జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం 3, ఫిబ్రవరి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# పేద ప్రజలకు ఆపన్న హస్తం అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



వివరాలు 2లో..



# బస్తీలో సమస్యల పరిష్కారమే లక్ష్యం

-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- అత్తాపూర్ సర్కిల్ కాటేదాన్ డివిజన్‌లో జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బస్తీ పర్యటన
- బస్తీలోని ప్రజలను నేరుగా అడిగి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి) బస్తీలో సమస్యల పరిష్కారమే లక్ష్యం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని అత్తాపూర్ సర్కిల్, కాటేదన్ డివిజన్ లోని ఉద్దశీగడ్డ,పల్లె చెరువు బస్తీలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి సోమవారం విస్తృతంగా పర్యటించారు. బస్తీలలో నెలకొన్న ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, స్థానికులతో మాట్లాడి నేరుగా సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా

వివరాలు5లో..

# ముచ్చింతల్ చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో సమతాకుంభ్-2026

- శ్రీరామానుజాచార్యా 108 దివ్యదేశాల 4వ బ్రహ్మోత్సవాలు



# మహేశ్వరం కొత్వాల్ చెర్వులో విషాదం



- ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు మృతి
- శోకసముద్రంలో కొత్వాల్ చెర్వు (కేసీ) తండా
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మహేశ్వరం పోలీసులు



వివరాలు11లో..

# క్యాన్సర్ బాధితులకు అండగా క్యూర్ ఫౌండేషన్ అపోలో క్యాన్సర్ సెంటర్స్

11లో..



# పేద ప్రజలకు ఆపన్న హస్తం అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- వి జగదీశ్వర్ గౌడ్**



**శేరిలింగంపల్లి, జనవరి 02 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను బాధిత కుటుంబాలకు అందించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ వి జగదీశ్వర్ గౌడ్ శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలు అనారోగ్యం కారణంగా చికిత్స పొందిన అనంతరం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ కార్యాలయాన్ని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించి, సోమవారం వారికి మంజూరైన చెక్కులను మాజీ కౌన్సిలర్లు ,నియోజకవర్గ కోర్డినేటర్ ఇతర నాయకులు కలిసి బాధితులకు అందచేశారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి. జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ప్రతి ఇంటికి సంక్షేమమే లక్ష్యంగా ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు మేలు జరిగేలా కృషి చేస్తున్నారని అన్నారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచేందుకు సీఎం సహాయనిధి ఉన్నదని, అర్హులైన ప్రతి ఒక్కరు ఈ సీఎం ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుంది,ముఖ్యంగా సంక్షోభ సమయాల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రాణాలను కాపాడడంలో సీఎంఆర్ ఎఫ్ కీలక పాత్ర పోషించిందని అని ఆయన అన్నారు. కుటుంబ పెద్ద అనారోగ్యానికి గురైనప్పుడు మొత్తం కుటుంబం ఆర్థికంగా నష్టపోతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కోర్డినేటర్ రఘునందన్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ రఘుపతి రెడ్డి,నాయకులు మహిపాల్ యాదవ్,కట్ల శేఖర్ రెడ్డి,నర్సింహ గౌడ్,అయాజ్ ఖాన్,హరికిషన్ ,జగన్,రామస్వామి, సురేష్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభకు "చిగురు" వేదిక



**మేడ్చల్, ఫిబ్రవరి 2 (ప్రజాజ్యోతి):** వాలంటీర్ల సేవతో వెలిగిన చిగురు వేలాది విద్యార్థుల భాగస్వామ్యం,ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభకు చిగురు ఉత్సవం నింపిందని చిగురు సంస్థ నిర్వాహకులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చే లక్ష్యంతో యూత్ ఫర్ సేవ ఆధ్వర్యంలో నిర్వహించిన చిగురు 2025--26 కార్యక్రమం ఘన విజయాన్ని సాధించిందని వారు పేర్కొన్నారు. ఆదివారం గుడ్లపోచంపల్లి డివిజన్ పరిధిలోని కండ్లకోయ సీఎంఆర్ సెట్ కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో 2700కి పైగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనట్లు తెలిపారు. వీరి ప్రతిభను ప్రోత్సహించేందుకు 1000మంది కి పైగా వాలంటీర్లు సేవా దృక్పథంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు,క్రీడలు ,ఆటలు,కళలు,రంగోలి, సైన్స్ ప్రయోగాలు,విద్యా నైపుణ్యాలు వంటి విభాగాల్లో తమ సహజ ప్రతిభను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. చిగురు కేవలం ఒక పోటీ కార్యక్రమం మాత్రమే కాదని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం,సృజనాత్మకత,సామాజిక బాధ్యతను పెంపొందించే వేదికగా నిలిచిందని తెలిపారు. ఈ మహత్తర కార్యక్రమానికి పలువురు కార్పొరేట్ సంస్థలు,దాతలు,సామాజిక సంస్థలు మద్దతు అందించగా,ఉపాధ్యాయులు,సమాజ సభ్యులు కూడ తమ సహకారాన్ని అందించారన్నారు. కార్యక్రమం అంతటా విద్యార్థుల ఉత్సాహం,వాలంటీర్ల అంకితభావం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చివరగా నిర్వహించిన పంక్తి భోజనం కార్యక్రమం సమానత్వం, ఐక్యతకు ప్రతీకగా నిలిచిందని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల జీవితాల్లో ఆశాకిరణం నింపే ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం మరింత విస్తృతంగా నిర్వహించాలనే లక్ష్యంతో యూత్ ఫర్ సేవ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.



# శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం -- పత్రిక అందజేత



**కుత్బుల్లాపూర్ ఫిబవరి 2(ప్రజా జ్యోతి)** శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలకు కుత్బుల్లాపూర్ రావాలని ధర్మకర్త దేవాలయ చైర్మన్ ఠాగూర్ రాజేందర్ సింగ్ ఐఎన్టీసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల పత్రిక అందజేశారు ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ శ్రీవేణుగోపాలస్వామి ధర్మకర్త చైర్మన్ ఠాగూర్ రాజేందర్ సింగ్ సుదీర్ఘంగా దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి పరిపాలనలో పురాతన దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని కుత్బుల్లాపూర్ శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ మాజీ డిసిసి అధ్యక్షులు కెఎం ప్రతాప్ గౌడు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ నాయకత్వంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధికి సహకరిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మాజీ కౌన్సిలర్ గూడవరమ్మా రేవంత్ రెడ్డి యువసేన సాయి ప్రవీణ్ గౌడ్ రవీందర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు శ్రీ వేణుగోపాల స్వామి ధర్మకర్త చైర్మన్ ఠాగూర్ రాజేందర్ సింగ్ ను ఘనంగా సన్మానించారు

# ఆశీర్వదించండి... నిస్వార్థంగా సేవ చేస్తా

**- బిఆర్ఎస్ అభ్యర్థి ఎండి జాహేద్**

**- మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి చేతుల మీదుగా పార్టీ బీఫామ్ అందుకున్న జాహేద్**



**చేవెళ్ల, ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి):** ప్రజల ఆశీర్వాదంతో వార్డు అభివృద్ధి కోసం నిస్వార్థంగా సేవ చేస్తానని బిఆర్ఎస్ అభ్యర్థి ఎండి జాహేద్ అన్నారు. సోమవారం తన మద్దతు దారులతో 11 వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. మాజీమంత్రి ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి చేతుల మీదుగా పార్టీ బీఫామ్ అందుకున్నారు. ఈ సందర్భంగా జాహేద్ మాట్లాడుతూ.. వార్డు అభివృద్ధి తన ప్రధాన లక్ష్యం అని తెలిపారు. కులమతాలకతీతంగా ప్రజలందరికీ అంకిత భావంతో ప్రజాసేవ చేస్తానని సేవ చేసేందుకే బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్నానన్నారు. కెసిఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి అమలైన సంక్షేమ పథకాలే తన బలమని అదే నమ్మకంతో ప్రజల ముందుకు వచ్చానని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలకే తొలి ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు. స్థానిక సమస్యలను పరిష్కరించడంలో ఎప్పుడూ ముందుంటానని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ముఖ్యమని తెలిపారు. ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.

# బౌరంపేటలో ఘనంగా కళ్యాణ మహోత్సవం

**-- ముఖ్య అతిథిగా కొలన్ హన్మంత్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్ ఫిబవరి 2(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బౌరంపేట గ్రామంలో నిర్వహించిన శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి మరియు శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మదేవి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్వామి మరియు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం మరియు సమృద్ధితో ఉండాలని ప్రార్థనలు చేశారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, శాంతి మరియు సాంప్రదాయ విలువలను బలోపేతం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పద్మరెడ్డి, ఎం. యాది రెడ్డి, విజయ్ గౌడ్, చింత సురేష్, ఆకుల యాదయ్య, చింత మల్లేష్, భుజంగ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నర్సింహా యాదవ్, బాల్రాజ్, జి. సత్యనారాయణ, ఎం. జంగారెడ్డి, నవీన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, శివ, గురువ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి మల్లన్న జాతర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**కుత్బుల్లాపూర్ ఫిబవరి 2(ప్రజా జ్యోతి)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్, భౌరంపేట్ లో రేణుకా ఎల్లమ్మ మల్లన్న జాతర కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఇలాంటి సంప్రదాయ పండుగలు మన సంస్కృతి, ఐక్యతకు ప్రతీకలని పేర్కొన్నారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని కుత్బుల్లాపూర్ నియోజవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభిపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భౌరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి , మాజీ కౌన్సిలర్లు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మురళి యాదవ్, విష్ణు వర్ధన్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు యస్ వి సురేందర్ రెడ్డి, పోలీస్ గోవింద్ రెడ్డి, ధర్మారెడ్డి, పాక్స్ డైరెక్టర్లు జీతయ్య, మహిపాల్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# చేవెళ్ల నియోజకవర్గం పాస్టర్స్ కమిటీ అధ్యక్షుడిగా డప్పు రమేష్ పాల్ నూతన నియామకం

### - 5 మండలంలోని పాస్టర్లను సమన్వయం చేసుకుంటూ, ఐక్యతతో ముందుకు సాగుతానని రమేష్ పాల్ తెలిపారు



**మొయినాబాద్ ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గం పాస్టర్స్ కమిటీ అధ్యక్షుడిగా డప్పు రమేష్ నూతనంగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా చర్చి కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సమాజ సేవ లో చురుకుగా పాల్గొంటూ, చర్చి అభివృద్ధికి కృషి చేసినందుకు ఆయనను ఈ బాధ్యతకు ఎంపిక చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. డప్పు రమేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించినందుకు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. చర్చి అభి వృద్ధి, ప్రార్థనల నిర్వహణ, సామాజిక సేవ కార్యక్రమాల విస్తరణకు ప్రాధాన్యం ఇస్తానని ఆయన పేర్కొన్నారు. అలాగే నియోజకవర్గంలోని 5 మండలంలోని పాస్టర్లను సమన్వయం చేసుకుంటూ, ఐక్యతతో ముందుకు సాగుతానని తెలిపారు. పాస్టర్ స్ ఆధ్వర్యంలో విద్య, ఆరోగ్యం, పేదల సంక్షేమానికి సంబంధించిన సేవా కార్యక్రమాలు మరింత బలోపేతం చేయడమే తన లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు మత పెద్దలు, ఫాస్టర్ కమిటీ సభ్యులు, విశ్వాసులు పాల్గొని నూతన అధ్యక్షుడికి అభినందనలు తెలిపారు,

# చమురు, గ్యాస్ పరిరక్షణపై అవగాహనకు 'సక్సమ్' కార్యక్రమం

### - ఎన్ఐఈపీఐడీలో జరిగిన సక్సమ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ముఖ్య అతిథులు





**బోయినపల్లి, ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి):** పెట్రోలియం పరిరక్షణ పరిశోధన సంఘం ఆధ్వర్యంలో 'సక్సమ్ మహోత్సవ్' పేరిట చమురు, గ్యాస్ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సహజ ఇంధన వనరుల వినియోగంపై ప్రజల్లో చైతన్యం నింపే లక్ష్యంతో దేశవ్యాప్తంగా 15 రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు . ఈ క్రమంలో సికింద్రాబాద్ బోయినపల్లిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చువల్ డిసబిలిటీస్ (ఎన్ఐఈపీఐడి) లో సోమవారం సక్సమ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ సర్కిల్ పీఈఎస్ఓ జాయింట్ చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఎక్స్‌ప్లోజివ్స్ వీకే మిశ్రా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రవణ్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ (సైకియాట్రీ) ఢ డిప్యూటీ డైరెక్టర్ (ఇన్‌చార్జ్), ఎన్ఐఈపీఐడి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంధన పొదుపు అవసరాన్ని వివరించారు. విద్యార్థులు, యువతలో అవగాహన కల్పించడంలో చమురు మార్కెటింగ్ కంపెనీలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. చమురు, గ్యాస్ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా 'సక్సమ్' పేరిట దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పర్యావరణంలో వస్తున్న మార్పులపై విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఎన్ఐఈపీఐడి మేధో వైకల్యం ఉన్న విద్యార్థుల ప్రతిభను అతిథులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో చమురు మార్కెటింగ్ కంపెనీల రాష్ట్ర అధిపతులు పీయూష్ మిట్టల్ (ఐఓసిఎల్), సుశీల్ కుమార్ రాయ్ (హెచ్‌పిసిఎల్), నీలేష్ వైచల్ (బిపిసిఎల్), దేవ్‌కాంత్ సిన్హా (గెయిల్) తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ మ్యాక్స్ పర్సనల్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ లో జరిగిన దొంగతనంపై సమగ్ర ఉన్న విచారణ జరపాలి

### -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**కుత్బుల్లాపూర్ ఫిబవరి 2(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ సూపర్ మ్యాక్స్ పర్సనల్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ లో జరిగిన దొంగతనంపై సమగ్ర విచారణ జరపాలి..చేసి దోషులను వెంటనే శిక్షించాలని జేఏసీ నాయకులు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.. మిషనరీ కి సంబంధించి అరెస్ట్ చేసిన కులకర్ణి,పవన్,ప్రాసిక్యూట్ చేయాలి అని వాళ్లతో పాటు దీని వెనకాల ఉన్న హిమాచల్ ప్రదేశ్ లో ఉన్న పారిశ్రామికవేత్త దానికి సంబంధించిన యాజమాన్యాన్ని వాళ్ల పేర్లు తెలియజేయాలని వాళ్లను కూడా వెంటనే అరెస్ట్ చేయాలని ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకులు కోరడం జరిగింది..జీడిమెట్ల పారిశ్రమ నుంచి హిమాచల్ ప్రదేశ్ వరకు రాష్ట్రాలు దాటి మిషనరీ ఎలా వెళ్ళింది డీసీ లు ఎవరు ఇచ్చారు వెంటనే విచారణ చేపట్టాలి అని , కార్మికులకు న్యాయం జరిగేలా ఐ ఆర్ పి నిర్ణయం తీసుకోవాలని,ఈ దొంగతనం వెనకాల పాత యాజమాన్యం మీద అనుమానాలు ఎక్కువగా ఉన్నాయి..కావున వెంటనే సి ఓ సి లో నుంచి తొలగించాలని కార్మికులందరూ కోరుకుంటున్నారు. ఈ ధర్నాలో సీఐటీయూ లక్ష్మణ్,ఐఎఫ్టియు ఉమా మహేష్, ఏఐఎఫ్ టీయు, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకులు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి, ఐ ఎన్ టి సి నాయకులు గుంజ శ్రీనివాస్,సూపర్ మాక్స్ కంపెనీ జేఏసీ కార్మిక నాయకులు ఐ ఎస్ రావు,ఈశ్వరరావు,లక్ష్మారెడ్డి,సురేష్,రవీందర్,వి.శ్రీనివాస్,సూపర్ మాక్స్ కంపెనీ కార్మిక సోదర,సోదరీమణులు అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు ధర్నాలో పాల్గొన్నారు.

# పి జనార్దన్ రెడ్డి 8 ఫీట్ల కాంస్య విగ్రహం కు భూమి పూజ



**శేరిలింగంపల్లి,జనవరి 02 (ప్రజాజ్యోతి):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,కార్మిక నాయకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి,సీఎల్పీ నాయకుడు,మహానీయ ులు పి జనార్దన్ రెడ్డి 8 ఫీట్ల కాంస్య విగ్రహం ను చందానగర్ డివిజన్ పరిధిలోని పిజేఆర్ స్టేడియం వద్ద నూతనంగా ఏర్పాటు చేయడానికి సోమవారం నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని భూమిపూజ చేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... కార్మిక లోక బాంధవుడు స్వర్గీయ పిజేఆర్ భౌతికంగా మనకు దూరమైనా,ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత పిజేఆర్ 8 ఫీట్ల కాంస్య విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ చేసుకోవడం జరిగినది అని, పిజెఆర్ పేరు మీద ఫ్లై ఓవర్ ఏర్పాటు చేసుకున్నాం అని,ఆయన విగ్రహం పెట్టుకోవడం ఆయనకు మనం ఇచ్చే గొప్ప నివాళి అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. పిజెఆర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,కార్మిక నాయకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి,సీఎల్పీ నాయకుడిగా పనిచేశారని,ఖైరతాబాద్ నియోజకవర్గం నుండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి అనునిత్యం ప్రజల కోసం పరితపించే ప్రజా నాయకుడు పిజెఆర్ పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. నిత్యం పేద ప్రజల బాగు కోసం పరితపించే గొప్ప నాయకుడు అని దానికి తోడు తన రాజకీయ జీవితం ఎందరికో ఆదర్శంగా నిలిచిందని నిరుపేదలకు కూడు,గూడు ఎంత అవసరమో గుర్తించి కూడు,గూడు కల్పించిన మహనీయుడని పిజెఆర్ సేవలను పిఎసి చైర్మన్ గాంధీ కొనియాడారు. పిజెఆర్ గొప్ప నాయకులు వారు లక్షలాది మంది బీదల బడుగు బలహీన వర్గాల ప్రజలకు దైవ సామానులు,వారి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరు,ఆయన అభిమానులు కృషి చేయాలన్నారు. పీజేఆర్ కాంస్య విగ్రహం ను త్వరితగతిన పూర్తి చేసి అతి త్వరలో అందుబాటులో కి తీసుకువస్తామని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు రఘుపతి రెడ్డి, రవీందర్ రావు,లక్ష్మీనారాయణ గౌడ్,మోహన్ గౌడ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, జనార్దన్ రెడ్డి,రఘునందన్ రెడ్డి,మిరియాల రాఘవ రావు,అక్తర్,శేఖర్ రెడ్డి,మిర్యాల ప్రీతం, నరేందర్ బల్లా,రాజయ్య,కార్యకర్తలు, అభిమానులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# పైండ్ల మధుసూదన్ రెడ్డిని కౌన్సిలర్‌గా గెలిపించండి

### - ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి
### - 10 వ వార్డులో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



**చేవెళ్ల ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి):** "మీ బిడ్డ... మాజీ దివంగత సర్పంచ్ పైండ్ల గోపాల్ రెడ్డి వారసుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పైండ్ల మధుసూదన్ రెడ్డిని కౌన్సిలర్‌గా గెలిపించండి" అని ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 10 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పైండ్ల మధుసూదన్ రెడ్డి విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డు ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, ప్రతి ఇంటికీ చేరుకుని ఓటర్ల మద్దతు కోరుతున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో గోనె ప్రతాప్ రెడ్డి పాల్గొని కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న నేపథ్యంలో మధుసూదన్ రెడ్డిని గెలిపిస్తే ప్రభుత్వ నిధులు అధికంగా తీసుకువచ్చి వార్డును అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలు అన్ని వర్గాల సంక్షేమానికి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పైండ్ల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... "ఒక్క అవకాశం ఇవ్వండి... అభివృద్ధి చేసి చూపిస్తా. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ నిజాయితీగా ప్రజాసేవ చేస్తా" అని హామీ ఇచ్చారు. వార్డులో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, తాగునీటి వంటి ప్రాథమిక సదుపాయాల అభివృద్ధే తన లక్ష్యమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజా సమస్యల పరిష్కారమే తమ అజెండా అని, ప్రజల ఆశీర్వాదంతో 10 వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని పైండ్ల మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.



# క్యాన్సర్ బాధితులకు అండగా క్యూర్ ఫౌండేషన్ అపోలో క్యాన్సర్ సెంటర్స్

## - ఘనంగా 'లైట్ ది నైట్' వేడుకలు





**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి):** క్యాన్సర్ రహిత సమాజమే లక్ష్యంగా క్యూర్ ఫౌండేషన్, అపోలో క్యాన్సర్ సెంటర్స్ ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని బౌల్డర్ హిల్స్ గోల్ఫ్ కంట్రీ క్లబ్‌లో వరల్డ్ క్యాన్సర్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. లైట్ ది నైట్ పేరుతో జరిగిన ఈ కార్యక్రమంలో క్యూర్ ఫౌండేషన్ తన 23వ వార్షికోత్సవాన్ని కూడా జరుపుకుంది. ఈ వేడుకలో భాగంగా ప్రత్యేక ర్యాంప్ వాక్ నిర్వహించారు. క్యాన్సర్ బాధితులకు సంఘీభావం తెలుపుతూ పలు ప్రముఖ జంటలు,విశిష్ట వ్యక్తులు ఈ ర్యాంప్‌పై నడిచారు. ఈ కార్యక్రమంలో సీవీ ఆనంద్, లలిత ఆనంద్,పుల్లెల గోపీచంద్, లక్ష్మి, డాక్టర్ గురువారెడ్డి, డాక్టర్ భవాని,జయేష్ రంజన్, రుచి రంజన్,రాజీవ్ రెడ్డి, మంజుల,సురేష్ రెడ్డి (ఎంపీ), పద్మజ, డాక్టర్ విజయ్ ఆనంద్ రెడ్డి, డాక్టర్ శశి,వికాస్ రాజ్, శైలజ,అజితా రెడ్డి, యోగేష్ పూరి,డాక్టర్ సమీర్ మహేంద్ర, రమ్మీ ఆజాద్ సమాజంలో అవగాహన కల్పించేందుకు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకకు బాలీవుడ్ నటి క్యాన్సర్ విజేత మనీషా కొయిరాలా ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. క్యాన్సర్‌ను జయించిన చిన్నారులతో కలిసి ఆమె ర్యాంప్ వాక్ చేయడమే కాకుండా,పద్మశ్రీ అవార్డు గ్రహీత, క్యూర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, హైదరాబాద్ అపోలో క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ పీ విజయ్ ఆనంద్ రెడ్డితో కలిసి అందరిలో స్ఫూర్తిని నింపారు. ప్రముఖ గోల్ఫ్ క్రీడాకారులు ప్రొఫెషనల్ మోడల్స్‌తో సాగిన ర్యాంప్ వాక్ ఆహూతులను ఉర్రూతలూగించింది. ఈ ప్రదర్శనలో మిసెస్ ఇండియా శిల్పా రెడ్డి 'షోస్టాపర్'గా నిలిచి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా సినీ నటి మనీషా కోయిరాల మాట్లాడుతూ క్యాన్సర్ ఈ పదం వినగానే మనలో కలిగే మొదటి భావన భయం అన్నారు. ఆ భయం ఎలా ఉంటుందో నాకు బాగా తెలుసన్నారు. ఈ పిల్లలతో కలిసి నడుస్తున్నప్పుడు ఆ భయం కనిపించలేదన్నారు. ధైర్యం,ఆశ, నమ్మకం,విశ్వాసం కనిపించాయన్నారు. డాక్టర్ రెడ్డి అందిస్తున్న సేవలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని చెప్పారు. క్యాన్సర్తో ఏ ఒక్క పేద బిడ్డా వైద్యానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో క్యూర్ ఫౌండేషన్ ఎంతో మంది చిన్నారులకు సహాయం చేస్తోందన్నారు. మనమందరం కలిసికట్టుగా ఉంటే క్యాన్సర్‌నే కాదని, ఎలాంటి పరిస్థితులనైనా జయించవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పీ విజయ్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ... తమ బిడ్డలను కాపాడుకోవాలన్న ఆశ ఉన్నప్పటికి, చికిత్సకు అయ్యే ఖర్చును భరించలేని నిస్సహాయ స్థితిలో ఉన్న తల్లిదండ్రులను చూసినప్పుడు కలిగిన ఆవేదనే క్యూర్ ఫౌండేషన్ స్థాపనకు దారితీసిందన్నారు. ఇరవై మూడేళ్ల ప్రయాణాన్ని తిరిగి చూసుకుంటే ఎంతో సంతృప్తిగా,గర్వంగా ఉందన్నారు. ఎందరో ఉదారత కలిగిన దాతల సహకారంతో ఇప్పటివరకు 1,500 మందికి పైగా చిన్నారులు క్యాన్సర్‌ను జయించేలా చేశామన్నారు. ఆ పిల్లల అచంచలమైన ధైర్యం,యువ జీవితాల్లో చిరునవ్వులు నింపేందుకు నన్ను నిరంతరం ప్రేరేపిస్తూనే ఉంటుందన్నారు. నిధుల కొరత కారణంగా ఏ ఒక్క బిడ్డకు చికిత్స అందకుండా పోకూడదనే లక్ష్యంతో పునరావాసం, పరిశోధన, విద్య పట్ల క్యూర్ ఫౌండేషన్ కట్టుబడి ఉందన్నారు. ఈ ప్రయాణంలో అత్యాధునిక మౌలిక సదుపాయాలు,రాయితీతో కూడిన చికిత్స, మరెన్నో విధాలుగా అపోలో క్యాన్సర్ సెంటర్స్ అందిస్తున్న సహకారం అమూల్యమైనదని తెలిపారు.

# అభివృద్ధి చేస్తా.. అవకాశం ఇవ్వండి

## - కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నడిమోల్ల శంకర్

## - పదవ వార్డులో కాంగ్రెస్ విస్తృత ప్రచారం





**చేవెళ్ల ఫిబ్రవరి 02(ప్రజా జ్యోతి):** వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నడిమోల్ల శంకర్ అన్నారు. సోమవారం పదవ వార్డులో కాంగ్రెస్ నాయకులతో కలిసి గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ఐదు సంవత్సరాల కాలంలో వార్డును ఎంతో అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. మరోసారి అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని పిలిస్తే పలుకుతానన్నారు. వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రైతు బీమా, రైతు రుణమాఫీ, 10 లక్షల ఆరోగ్యశ్రీ, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇంటింటికి సన్న బియ్యం లాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తానన్నారు. వార్డులో అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు కృషి చేస్తానన్నారు. వార్డు అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీకి వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

# బోయినపల్లి రథయాత్రను దిగ్విజయం చేద్దాం

## - భక్తులకు ఆలయ కమిటీ, అర్చకుల పిలుపు

## - వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా హనుమద్వాహన సేవ, రథయాత్ర ఏర్పాట్ల దృశ్యాలు



**బోయినపల్లి, ఫిబ్రవరి 02.(ప్రజా జ్యోతి):** ప్రసిద్ధి చెందిన బోయినపల్లి న్యూ సిటీ కాలనీలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ఐదు రోజుల పాటు కొనసాగుతున్నాయి. వేడుకలలో భాగంగా ఆదివారం రాత్రి శ్రీదేవి--భూదేవి సమేతంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశేషమైన హనుమద్వాహన సేవ సోమవారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో కన్నుల పండుగగా జరిగింది. ఈ సేవలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ పాల్గొని అగ్నిహోమంలో ప్రత్యేక ప్రదానాలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జంపన ప్రతాప్‌తో పాటు ఆయన సతీమణి విద్యావతిని సత్కరించి ఆశీర్వదించారు. సోమవారం ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన వెంకటేశ్వర స్వామి భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు. మంగళవారం జరగనున్న మహా రథయాత్రకు సంబంధించిన ఏర్పాట్లు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శరవేగంగా కొనసాగుతున్నాయి.

**16 లక్షలతో నూతన రథం**

నేడు జరగనున్న రథయాత్రకు సుమంత్ రెడ్డి -- శిరీష దంపతులు సుమారు రూ. 16 లక్షల వ్యయంతో నూతనంగా తయారు చేయించిన రథాన్ని వినియోగించనున్నారు. మంగళవాయిద్యాలు, బాజాభజంత్రీలు, కళాకారుల నృత్యాలు, కోలాటాలతో బోయినపల్లి పురవీధుల్లో రథయాత్ర భక్తిశ్రద్ధలతో కొనసాగనుంది. మేడ్చల్ నుంచి కూకట్‌పల్లి వరకు ఈ తరహా రథయాత్ర జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం.

ఉదయం బలిహరణం పూజ, దిష్టి పూజల అనంతరం స్వామివారిని రథంపై అధిష్ఠింపజేసి రథయాత్రను ప్రారంభిస్తారు.

**. ప్రముఖుల హాజరు**

ఈ రథయాత్ర కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద, తాడ్‌బంధు దేవస్థానం ఈఓ నరేందర్, ఓల్డ్ బోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్ తదితరులు హాజరుకానున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. హిందువుల సంఘటితం, మన సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు రథయాత్రలో పాల్గొని ఈ మహోత్సవాన్ని జయప్రదం చేయాలని ప్రధాన అర్చకులు రంగనాథ చార్యులు, శ్రీకాంత చార్యులు భక్తులకు పిలుపునిచ్చారు. కులమతాలకు అతీతంగా 'జై జగన్నాథ్', 'జై శ్రీమన్నారాయణ' నినాదాలతో రథయాత్రను విజయవంతం చేద్దామని వారు కోరారు.



# హిమాయత్‌నగర్ 2వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి ముదిగొండ సుశీల జంగం యాదవ్

## అవకాశం కల్పిస్తే 2వ వార్డ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా




**మొయినాబాద్ ఫిబ్రవరి 02(ప్రజా జ్యోతి)** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో హిమాయత్‌నగర్ 2వ వార్డ్‌లో రాజకీయ వాతావరణం ఉత్కంఠభరితంగా మారింది. ఈ నేపథ్యంలో 2వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా ముదిగొండ సుశీల జంగం యాదవ్ ప్రజల ముందుకు వచ్చి అభివృద్ధి ప్రధాన అజెండాగా ముందుకు సాగుతున్నారు. అవకాశం కల్పిస్తే 2వ వార్డ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాను అని ఆమె ధీమా వ్యక్తం చేశారు. సుశీల జంగం యాదవ్ మాట్లాడుతూ, గత కొంతకాలంగా వార్డ్‌లో తాగునీటి సమస్య, డ్రైనేజీ లోపాలు, రోడ్ల దుస్థితి, వీధి దీపాల కొరత వంటి అనేక సమస్యలు ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయని పేర్కొన్నారు. తాను కౌన్సిలర్‌గా ఎన్నికైతే మొదటి ప్రాధాన్యతగా మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి సారిస్తానని తెలిపారు. ప్రతి వీధిలో శుద్ధి చేసిన తాగునీరు, మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు, వెలుగులు విరజిమ్మే వీధి దీపాలు ఏర్పాటు చేయడం తన లక్ష్యమని అన్నారు. అదేవిధంగా మహిళలు, యువత, వృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. స్వయం ఉపాధి అవకాశాల కల్పన, పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాల సక్రమ అమలు, విద్యార్థులకు మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం కృషి చేస్తానన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వార్డ్‌లోనే పరిష్కారం చూపే విధంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. 2వ వార్డ్ ప్రజలు తనను ఆశీర్వదించి ఓ అవకాశం ఇస్తే, అభివృద్ధిని చేసి చూపిస్తానని ముదిగొండ సుశీల జంగం యాదవ్ కోరారు,

## తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రుల చెంతకు చేర్చిన మియాపూర్ పోలీసులు



**శేరిలింగంపల్లి, జనవరి 02 (ప్రజాజ్యోతి):** తప్పిపోయిన బాలుడిని క్షేమంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చారు మియాపూర్ పోలీసులు. మియాపూర్ ఇన్ స్పెక్టర్ శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. మియాపూర్ న్యూ కాలనీకి చెందిన రాజేష్ కొడుకు సిద్ధార్థ్ (5) ఉదయం ఇంటి బయట ఆడుకుంటూ ఒక కిలోమీటర్ దూరం వెళ్లి తప్పిపోయాడు. పెట్రోలింగ్ నిర్వహిస్తున్న మియాపూర్ పోలీసులు బాలుడిని గుర్తించి రెండు గంటల పాటు శ్రమించి తిరిగి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఎంత వెతికినా ప్రయోజనం లేకపోవడంతో బాలుడి ఆచూకీ కోసం పోలీసులకు ఫిర్యాదు చేద్దామనుకున్న నేపథ్యంలో పోలీసులే ముందస్తుగా తమ బాబును గుర్తించి వారికి క్షేమంగా అప్పగించడం పై తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

## అవినీతి రహితంగా, అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**- చేవెళ్లలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి) :**తెలంగాణ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ల మున్సిపాలిటీ బీజేపీ ఎన్నికల ఇంచార్జ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సోమవారం చేవెళ్ల మున్సిపాలిటీలోని 15, 16, 17, 18 వార్డులలో బీజేపీ అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను కలుసుకుని బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు, దేశ అభివృద్ధిలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో జరుగుతున్న మార్పులు, మున్సిపాలిటీల అభివృద్ధికి బీజేపీ తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వివరించారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ "చేవెళ్ల మున్సిపాలిటీలో పారదర్శక పాలన, అభివృద్ధి, ప్రజలకు జవాబుదారీతనంతో కూడిన పాలన కావాలంటే బీజేపీ అభ్యర్థుల విజయం అవసరం. మున్సిపాలిటీని అవినీతి రహితంగా, అభివృద్ధి పథంలో ముందుకు నడిపించగలిగేది బీజేపీ మాత్రమే" అని తెలిపారు. ప్రజలు బీజేపీ అభ్యర్థులకు ఘన విజయం అందించాలని కోరుతూ ఈ ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి అభివృద్ధిని ఆశీర్వదించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల బీజేపీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే కేఎస్. రత్నం, చేవెళ్ల సీనియర్ నాయకులు వెంకటరమణారెడ్డి, మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు పాండురంగారెడ్డి, అధ్యక్షులు అనంత్ రెడ్డి, యువ నాయకులు వైభవ్ రెడ్డి, బిజెపి వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థులు మంజులా, వనజా, యాదయ్య, శిరీష తదితరులు పాల్గొన్నారు...

# రాజేశ్వరి కాలనీ ఫేస్-2 కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం

**- ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ప్రస్తుత లెక్చరర్స్ కాలనీ డివిజన్ రాజ రాజేశ్వరి కాలనీ ఫేస్-2 కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం లో అన్ని డివిజన్స్ పరిధిలోని అనేక అభివృద్ధి కార్యక్రమంలో ముందున్న ఏకైక నియోజకవర్గం ఎల్బీనగర్ అని అన్నారు ఎలాంటి సమస్యలు ఉన్న వెనువెంటనే పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తున్నామని అన్నారు అనంతరం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ మా సొంత నిధులు సమకూర్చుకొని సుమారు రూ 45 లక్షల రూపాయలతో ఈ కమ్యూనిటీ హాల్ భవనం ఏర్పాటు చేసుకున్నందుకు వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది. ప్రస్తుత మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ శిలాఫలకాల ప్రారంభోత్సవానికి పరిమితమయ్యారు అని అన్నారు అసమర్థులకి రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని వారన్నారు "ఎమ్మెల్యే రాజకీయాలకు అ-తీతంగా పనిచేసే నాయకత్వం ఉన్న మహానీయుడని అన్నారు" నాయకుడు అనేవారు పని చేసినపుడే నిజమైన అభివృద్ధి జరుగుతుందని, అన్నారు నియోజకవర్గ పరిధిలోని ప్రతీ కాలనీని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన పలు అభ్యర్థనలను వెంటనే పరిశీలించి, వారికి కావాల్సినవి ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, హయత్ నగర్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్నగోని శ్రీధర్ గౌడ్, కొసనం వెంకట్ రెడ్డి, చంద్రా రెడ్డి, విజయేందర్ రెడ్డి, అనిల్ కుమార్, నాగార్జున, పరమేశ్ గౌడ్, పారంద నర్సింగ్, కాలనీ అధ్యక్షులు మాధవ్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం వారు, పెద్దలు, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అజీజ్‌నగర్ 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బండ్లగూడెం శ్రీధర్

**- స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన శ్రీధర్**

**- యువత భవిష్యత్తు నా లక్ష్యం చదువు ఉద్యోగమే నా అజెండా**

**మొయినాబాద్ ఫిబ్రవరిశీ 2 (ప్రజా జ్యోతి )**మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అజీజ్‌నగర్ 6వ వార్డులో రాజకీయ చర్చలు ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో 6వ వార్డు కౌన్సిలర్ స్థానానికి బండ్లగూడెం శ్రీధర్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగారు. పార్టీ రాజకీయాలకు అతీతంగా ప్రజల సమస్యలే తన అజెండా అని ఆయన స్పష్టం చేస్తూ, ముఖ్యంగా యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. బండ్లగూడెం శ్రీధర్ మాట్లాడుతూ, 6వ వార్డులో అనేక మంది యువత సరైన ఆర్థిక వనరులు, మార్గనిర్దేశం లేక ఉన్నత చదువులకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. తాను కౌన్సిలర్‌గా ఎన్నికైతే, యువతకు ఉన్నత విద్య కోసం అవసరమైన సహాయ సహకారాలు అందించేలా చర్యలు తీసుకుంటానన్నారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి విద్యార్థికి చేరేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గవర్నమెంట్ ఉద్యోగాలపై ఆసక్తి ఉన్న యువత కోసం ప్రత్యేక కోచింగ్ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతకు ఉచిత లేదా తక్కువ ఖర్చుతో కోచింగ్, లైబ్రరీ సదుపాయాలు, అవగాహన సదస్సులు నిర్వహించడం ద్వారా ఉద్యోగ అవకాశాలు పెంచడమే తన లక్ష్యమన్నారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గంలో తీర్చిదిద్దడం తన ప్రధాన బాధ్యత అని శ్రీధర్ స్పష్టం చేశారు. డ్రగ్స్, మద్యం వంటి వ్యసనాలపై అవగాహన కార్యక్రమాలు, క్రీడా



మరియు సాంస్కృతిక కార్యకలాపాల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తానన్నారు. యువతను సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దేందుకు అన్ని వర్గాల సహకారంతో ముందుకు సాగుతానని తెలిపారు. అజీజ్‌నగర్ 6వ వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి అవకాశం ఇస్తే, యువత కేంద్రంగా అభివృద్ధి చేసి చూపిస్తానని స్వతంత్ర అభ్యర్థి బండ్లగూడెం శ్రీధర్ కోరారు.

# బస్తీలో సమస్యల పరిష్కారమే లక్ష్యం

**-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**- అత్తాపూర్ సర్కిల్ కాటేదాన్ డివిజన్‌లో జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బస్తీ పర్యటన**

**- బస్తీ లోని ప్రజలను నేరుగా అడిగి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి)** బస్తీలో సమస్యల పరిష్కారమే లక్ష్యం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని అత్తాపూర్ సర్కిల్, కాటేదన్ డివిజన్ లోని ఉద్దశీగడ్డ,పల్లె చెరువు బస్తీలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి సోమవారం విస్తృతంగా పర్యటించారు. బస్తీలలో నెలకొన్న ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, స్థానికులతో మాట్లాడి నేరుగా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ లైన్లను పునర్నిర్మించాలన్నారు. నిరంతర తాగునీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని జిహెచ్ఎంసి అధికారులను వెంటనే సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. కొత్తగా సిసి రోడ్ల నిర్మాణం,నిరంతరం వెలిగేలా వీధి దీపాల ఏర్పాటు చేస్తామన్నారు. బస్తీలోని స్మశాన వాటికలో అవసరమైన కనీస సౌకర్యాల కల్పిస్తామన్నారు. బస్తీలో గుర్తించిన సమస్యలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా, తక్షణమే ప్రణాళికలు సిద్ధం చేసి పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనుల నాణ్యతలో రాజీ పడకూడదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన 4 నల్ల చట్టాలను రద్దు చేయాలి

**-తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి జైపాల్ రెడ్డి**

**-ఫిబ్రవరి 12వ తేదీన జరగబోయే దేశ వ్యాప్త సమ్మెకు సంబంధించిన కరపత్రం విడుదల చేశారు**



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి)** కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన 4 నల్ల చట్టాలను రద్దు చేయాలని తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) మండల కార్యదర్శి ఆనంద్ ఆధ్వర్యంలో సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి చౌరస్తాలో కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కార్మికులతో కలిసి ఫిబ్రవరి 12వ తేదీన జరగబోయే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులతో కలిసి కరపత్రం విడుదల చేశారు. అనంతరం కార్మికులతో మాట్లాడుతూ భారతదేశం లోని గత పది సంవత్సరాలుగా ఏఐటియుసి ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని 106 సంవత్సరాలుగా భారతదేశంలో కార్మికులు పెద్ద ఎత్తున పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి,నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చి అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు మరణ శాపంగా విధించడాని తీవ్రంగా ఖండిస్తున్నామరు. దేశంలో ఎనిమిది గంటల పని విధానం అమలవుతున్న సందర్భంలోనే ప్రైవేటు రంగంలో 12 నుంచి 14 గంటలు పని ప్రైవేటు రంగాలలో చేయించుకుంటున్న విషయం భారతదేశంలోని అందరికీ తెలిసినదే అన్నారు. కార్మికులకు ఎలాంటి రక్షణ లేకుండా పని భద్రత లేకుండా గుర్తింపు లేకుండా ఉన్న సందర్భంలో చట్టాలని తొలగించి లేబర్ కోడ్ల ద్వారా దేశంలోని 12 గంటలు పని చేయాలని చెప్పడం సిగ్గుచేటు అని అన్నారు. దేశంలోనీ మహిళలు ఉదయం విధులు నిర్వహించిన సందర్భంలోనే మహిళల పైన అఘాయిత్యాలు జరుగుతున్న ఈ పరిస్థితులలో మూడు పూటలు పనిచేయాలని చెప్పడం మంచి పద్ధతి కాద అన్నారు. ఈ యొక్క కోడ్లు కార్మికుల వ్యతిరేక చర్య అని అన్నారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం భారతదేశంలోని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు పార్లమెంటులో జీవో విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వానికి కార్మికులు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మద్దిలేటి, మండల అధ్యక్షులు రాజు,సాయిలు,శ్రీను, సంతోష, శంకరమ్మ, పద్మమ్మ, అనిత, లక్ష్మి, పుష్పమ్మ తదితరులు కార్మికులు పాల్గొన్నారు.




# ధాత్రి కాలనీలో సమస్యలు పరిష్కరించాలి

**--ధాత్రి కాలనీ అసోసియేషన్ నాయకులు**

**-బండ్లగూడ జాగీర్ ధాత్రి కాలనీలోని సమస్యల పరిష్కారానికై జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలోని ప్రజావాణిలో వినతి**



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి)** హైదరాబాద్ మహానగరపాలక సంస్థలో విలీనమైన పూర్వ బండ్లగూడా జాగీర్ నగరపాలక సంస్థ పరిధిలోని 18వ వార్డు (ప్రస్తుతం 122వ వార్డు) లో ఉన్న ధాత్రి సోగ్నారె లే అవుట్ లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం బండ్లగూడ లోని రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమంలో సర్కిల్ డిప్యూటీ కమీషనర్ సురేందర్ రెడ్డికి వినతిపత్రం అందించిన కాలనీ అసోసియేషన్ నాయకులు. వీధి దీపాలకు సంబంధించి తుప్పుపట్టిన పాత ఇనుప విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలన్నారు. పార్కుల అభివృద్ధి కొరకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని, కాలనీలో గల ప్రధాన రహదారిని అనుసంధానిస్తూ 12 మట్టిరోడ్లు ఉన్నాయని, వాటికి సిమెంటు రోడ్లు వేయించాలని కోరడం జరిగిందన్నారు. కాలనీలో వీధికుక్కల బెడద చాలా ఎక్కువగా ఉందనీ, వీధుల్లోకి రావాలంటే ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని అన్నారు. రాత్రివేళల్లో ప్రజలకు నిద్రలేకుండా చేస్తున్నాయని, సత్వరమే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శివరామిరెడ్డి, ఉపాధ్యక్షులు వి. భాస్కరరెడ్డి, ప్రధాన కార్యదర్శి, శ్రమశక్తి అవార్డు గ్రహీత కొండ ఆనందరెడ్డి, సంయుక్త కార్యదర్శి, కె. జగన్నాథ స్వామి, కోశాధికారి కొంపెల్ల కామేశ్వరరావు, కర్నాటి చంద్రశేఖరరెడ్డి, కొత్త రాజవర్ధన్ రెడ్డి, నరసింహారెడ్డి, హరి ఓం, భార్గవ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించండి

**- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పౌరసరఫరాల డిస్టిక్ మేనేజర్ .హరీష్ గారిని రేషన్ డీలర్ల పలు సమస్యల మీద వారిని కలవడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని సర్కిల్ 3 నందు దాదాపు 105 రేషన్ షాప్ లు ఉన్న నేపథ్యంలో ప్రతినెల కొంగరకలన్ నందు పౌరసరఫరాల గోడౌన్ కు ప్రతి ఒక్క డీలర్ వచ్చి వేలిముద్రలు వేయడం జరుగుతున్న నేపథ్యంలో పలు సమస్యలను ఎదుర్కొంటున్నారు అని అన్నారు. ముఖ్యంగా ఎల్.బి.నగర్ నియోజకవర్గం నుంచి కొంగరకలన్ రావడానికి సరిఅయిన ట్రాన్స్ పోర్ట్ వ్యవస్థ లేదని,దాదాపు 35 కిలోమీటర్ల దూరం ఉందని,అలాగే డీలర్లలో కొందరు వికలాంగులు,మహిళలు ఉండడం వల్ల వారు ఇబ్బందులకు గురవుతున్నారు అని అన్నారు. నెలలో దాదాపు మూడుసార్లు రావాల్సి వస్తుంది అని అన్నారు. సరిఅయిన సమయంలో బియ్యం రావడం లేదని అన్నారు. అక్కడ సరిఅయిన వసతులు లేవని అన్నారు. కావున ప్రత్యామ్నాయంగా బడంగ్పేట్ వద్ద గోడౌన్ ఉందని కావున అక్కడికి తరలిస్తే ప్రతి ఒక్క డీలర్లకు ఉపయెగం ఉంటుంది అని అన్నారు. దానికి స్పందించిన వారు అధికారులతో చర్చించి తప్పకుండా బడంగ్పేట్ తరలించేవిధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్,చెన్నగొని శ్రీధర్ గౌడ్,చిరంజీవి,మహేష్ రెడ్డి,సందీప్,యాదయ్య,ఇంద్రకరణ్ రెడ్డి మరియు పలువురు డీలర్లు పాల్గొన్నారు.




# కూకట్ పల్లి నియోజకవర్గ అభివృద్ధి పనులపై మల్కాజ్గిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగావర్ తో బండి రమేష్ సమీక్ష



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గ అభివృద్ధి పనులపైటిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పార్టీ నాయకులతో కలిసి సోమవారం మల్కాజ్గిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగావర్ ని ఆయన కార్యాలయంలో కలిశారు. మల్కాజ్గిరి జోన్ పరిధిలోకి వచ్చే ప్రకాష్ నగర్, ఫతేనగర్, బోయిన్పల్లి, హస్మత్ పేట డివిజన్లోని పలు సమస్యలపై గంగావర్ తో రమేష్ చర్చించారు. ఇంచార్జ్ మినిస్టర్ శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో విడుదలైన నాలుగు కోట్ల నిధులను అభివృద్ధి ప్రాతిపదికన కేటాయించాలని సూచించారు. బోయినపల్లి చెరువులో గుర్రపుడెక్క తొలగించి సుందరీకరణ పనులు చేపట్టాలని, ప్రకాష్ నగర్ పరిధిలోని ఎస్సీ, బీసీ కాలనీలో వరద ముంపు నివారణకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని రమేష్ సూచించారు .సంచిత్ గారు ఈ మేరకు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, దండుగుల యాదగిరి, రమేష్, కే .రమేష్, మల్లికార్జున యాదవ్, షహేన్షా, అరుణ్, పర్వేజ్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# అనుచరుని అంతిమ యాత్రలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**- అంతిమ యాత్రలో పాల్గొని పాడెను మోస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్**



**బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రధాన అనుచరుడు, ఆత్మీయుడు అయిన అడ్ల శ్రీనివాస్ ఆదివారం రాత్రి గుండెపోటుతో హంన్మరణం చెందారు. ఈ వార్తతో కంటోన్మెంట్ నియోజకవర్గం, ముఖ్యంగా తుకారాం గేట్ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సోమవారం ఉదయం ఎమ్మెల్యే శ్రీగణేష్ తన అనుచరులు, పార్టీ నాయకులతో కలిసి శ్రీనివాస్ నివాసానికి చేరుకుని వారి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ సతీమణి సుజాత, కుమారుడు అభిజిత్, కుమార్తెలు హిమజ, హిమవర్షలను ఓదార్చి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం శ్రీనివాస్ అంతిమ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్, వారి పాడెను స్వయంగా మోసి చివ రిసారి కన్నీటి వీడ్కోలు పలికారు. శ్రీనివాస్ మరణం తనకు వ్యక్తిగతంగా తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంతిమ యాత్రలో కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, వార్డు నెంబర్ 2 కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీనివాస్ కి అంతిమ నివాళులు అర్పించారు.



# న్యూ బోయినపల్లిలో అభివృద్ధి పనులకు 95 లక్షల నిధులు

**- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్‌కు కాలనీవాసుల కృతజ్ఞతలు**



**బోయినపల్లి, ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి):** న్యూ బోయినపల్లి పరిధిలోని వివిధ కాలనీల్లో పలు అభివృద్ధి పనుల కోసం 95 లక్షల రూపాయలను త్వరలో విడుదల చేయనున్నట్లు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ హామీ ఇచ్చిన సందర్భంగా, కాలనీవాసుల తరపున ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ తెలిపారు. సోమవారం జయనగర్, ఆకాష్ నగర్, పవన్ విహార్ తదితర కాలనీల్లో పర్యటించిన జంపన ప్రతాప్ కాలనీవాసులతో సమావేశమై స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, జయనగర్‌లో త్రాగునీటి పైప్‌లైన్ ఏర్పాటుకు 20 లక్షలు, పవన్ విహార్ కాలనీలో ఇంటింటికి బోర్‌వెల్ లైన్ అభివృద్ధికి 10 లక్షలు, ఆకాష్ నగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 15 లక్షలు కేటాయించనున్నట్లు తెలిపారు. అలాగే జై రామ్ వ్యాయామ్ శాల భవన నిర్మాణానికి 25 లక్షలు, సంచారపురి కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మరో 25 లక్షల రూపాయలు ఎమ్మెల్యే శ్రీ గణేష్ కేటాయించేందుకు అంగీకరించారని చెప్పారు. ఈ నిధులు ప్రస్తుత ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో కేటాయిస్తారని జంపన ప్రతాప్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీలకు చెందిన పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ కాలనీలో విద్యుత్ సమస్యకు పరిష్కారం

**- కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో బంచ్ కేబుల్ ఏర్పాటు**



**ఓల్డ్ బోయినపల్లి, ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయినపల్లి 119 డివిజన్ పరిధిలోని ఫ్రెండ్స్ కాలనీలో గత కొన్ని రోజులుగా విద్యుత్ సమస్యలు తలెత్తడంతో, కాలనీవాసులు కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి, కాలనీలో అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించి సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యుత్ శాఖ అధికారులు సమస్యను పరిశీలించి, బంచ్ కేబుల్ వేయిస్తామని హామీ ఇచ్చారు. సోమవారం కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఫ్రెండ్స్ కాలనీలోని అన్ని గల్లీలలో బంచ్ కేబుల్ ఏర్పాటు పనులు పూర్తి చేశారు. దీంతో కాలనీలో విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ కాలనీవాసులు రాములన్న, చందర్ గౌడ్, యాదగిరి అన్నతో పాటు ఇతర బస్తీ వాసులు కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్‌కు ధన్యవాదాలు తెలిపారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాలు అభివృద్ధి

**-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన చౌదరి గూడ ఉపసర్పంచ్ ప్రేమ్ రాజ్, వార్డు సభ్యులు**

**- కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాలు అభివృద్ధి సాధ్యమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం చౌదర్ గూడ గ్రామపంచాయతీలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా వార్డ్ నెంబర్ గా గెలిచే ఉపసర్పంచ్ అయిన సంతపురి ప్రేమ్ రాజ్, వార్డు సభ్యులు మామిళ్ళ సబిత మల్లేష్ యాదవ్, మల్చలం మంజుల జంగారావు, మాజీ వార్డు సభ్యులు మునగల సంజీవ, పల్లె విజయ్ కుమార్, మామిళ్ళ మురళి, మునగాల ముఖేష్, సంతపురి గణేష్, భరత్, శరత్, సాయి, యాదయ్య, సత్తయ్య, చౌదర్ గూడ ఉప సర్పంచ్ సంతపురి ప్రేమ్‌రాజ్ తన అనుచరులతో కలిసి సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీరటీ రాజు ముదిరాజ్, నర్కుడ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని గ్రామంలో మౌలిక వసతులు, సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సమస్య లేకుండా పరిష్కరించడానికి నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. గ్రామ అభివృద్ధి కొరకు అందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ సంతపురి ప్రేమ్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గ్రామ ప్రజలకు పూర్తి స్థాయిలో చేరేందుకు కృషి చేయాలనే దృఢ సంకల్పంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌదర్ గూడ సర్పంచ్ లక్ష్మి లింగం, పార్టీ సీనియర్ నాయకులు శివాజీ, విశ్వనాథ్ శ్రీనివాస్, తొంట అశోక్, విలేజ్ ప్రెసిడెంట్ దేవేందర్, గణేష్, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు మొండి చేయి

**సంపన్నులకు అనుకూలంగా బడ్జెట్ లో కేటాయింపులు**

**కేంద్ర బడ్జెట్ కేటాయింపులపై మండిపడ్డ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు**



**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి)** కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు మొండి చేయి చూపారని, తెలంగాణ రాష్ట్రం నుండి వేలకోట్ల రూపాయలు పన్నుల రూపంలో చెల్లిస్తుండగా, కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం బాధాకరమైన విషయమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆదివారం పార్లమెంటులో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన రూ. 53.47 లక్షల కోట్ల భారీ బడ్జెట్లో తెలంగాణకు ఆశించిన కేటాయింపులు ఏవి దక్కలేదని ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు చేసిన ప్రకటనలకు వాస్తవ కేటాయింపు లకు ఎక్కడ పొంతన లేదన్నారు. ధరల పెరుగుదల నుండి ఆదాయ పన్ను రాయితీ వరకు ఏ ఒక్క విషయాన్ని స్పష్టం చేయని పలాయన వాదం ఈ బడ్జెట్లో స్పష్టంగా కనిపించింది అన్నారు. కేవలం సంపన్నుల కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ గానే ప్రజలు భావిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలోని హామీలైన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ అంశాల ఊసే లేదని, ఇది తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధి లేమికి నిదర్శనం అన్నారు. సబ్ కే సాత్ సబ్ కా వికాస్ అనేది మాటలకే పరిమితమై కార్పోరేట్ కే సాత్ కార్పోరేట్ కా వికాస్ అనే చందంగా కేంద్ర బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయంటూ ఎద్దేవ చేశారు. విద్యా వైద్యం వ్యవసాయ రంగాలకు అర కొర నిధులు కేటాయించి నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. బడ్జెట్లో ధరల నియంత్రణ అంశం కేంద్ర బడ్జెట్లో ప్రస్తావించలేదని, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు బలహీన వర్గాలకు ఉపశమనం కలిగించేలా బడ్జెట్లో నిర్మాణాత్మక సంస్కరణలు లేవని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి మరోసారి మొండి చేయి చూపారని ఆరోపించారు. కేంద్ర కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై అందోజు రవీంద్ర చారి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

# మున్సిపల్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి**

**- చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి**

**- పలు వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం జోరుగా ప్రచారం**

**చేవెళ్ల ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి):** మున్సిపల్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 14,15,16,18 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మద్దెల శ్రీనివాస్, బండారి శైలజ ఆగిరెడ్డి, దేవర సమత వెంకట్ రెడ్డి, మంగలి కళ్యాణి యాదగిరి నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాల్లో చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామెన భీమ్ భరత్ తో కలిసి పాల్గొన్నారు. ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలుసుకుని కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ... మున్సిపల్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే అభ్యర్థులను ఎన్నుకోవాలని సూచించారు. ఆయా వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులను హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. మున్సిపాలిటీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని వార్డులను ఆదర్శంగా తీర్చిదిద్దే బాధ్యతను తను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ప్రజల ఆశీస్సులతో అన్ని వార్డులలో కాంగ్రెస్ జెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్‌కు ఓటు -- కాంగ్రెస్ పార్టీకి కాటు

## - ఆశీర్వదించండి నేను మీలో ఒకడిగా, మీ బస్తీలో పెరిగిన వాడిని ,మీ ఇంటి వాడిగా, వస్తున్న నన్ను గెలిపించుకోండి

## - సమస్య అంటే పరిగెత్తుకుంటూ వచ్చే వ్యక్తి ముదిగొండ సురేష్ యాదవ్



**మొయినాబాద్ :ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి )** ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ప్రజల ఆకాంక్షలు, అభివృద్ధి ఆశయాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయడం అంటే కాంగ్రెస్ పార్టీకి గట్టి కాటు వేసినట్లేనని నాయకులు, కార్యకర్తలు పేర్కొంటున్నారు. ప్రజల మధ్యే ఉండి, ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాడే నాయకత్వమే ఈ రోజున అవసరమని వారు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో ప్రజల ఆశీర్వాదంతో ముందుకు సాగుతున్న నాయకుడిగా ముదిగొండ సురేష్ యాదవ్ పేరు వినిపిస్తోంది. “నేను మీలో ఒకడిని మీ బస్తీ వాడిని మీ కళ్ళ ముందు తిరిగిన వాడిని ,మీ ఇంటి వాడిని, అంటూ ప్రజలతో ఆత్మీయంగా మమేకమవుతూ ఆయన రాజకీయ ప్రస్థానం కొనసాగుతోంది. సమస్య ఎదురైతే ఫోన్ కాల్ కోసం ఎదురుచూడకుండా, పరిగెత్తుకుంటూ వచ్చే వ్యక్తిగా సురేష్ యాదవ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని స్థానికులు చెబుతున్నారు. ముదిగొండ సురేష్ యాదవ్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలే తన రాజకీయ అజెండా అని స్పష్టం చేశారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక సమస్యలతో పాటు యువత, మహిళలు, వృద్ధుల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రజల తరఫున పోరాటం చేస్తానని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని, కాంగ్రెస్ పార్టీ హామీలకు మోసపోవద్దని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల ఆశీర్వాదంతో బిఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయాలని కోరారు. ప్రజలతో నేరుగా మమేకమై, వారి కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలిచే నాయకుడిగా ముదిగొండ సురేష్ యాదవ్‌ను ఆశీర్వదించాలని ఆయన కోరారు.

# దేశ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టిన అసలైన ఆర్కిటెక్ట్స్

## - ‘మేడ్ ఇన్ తెలంగాణ’ ట్యాగ్ అంతర్జాతీయ మార్కెట్‌లో బెంచ్‌మార్క్‌గా మార్చాలన్నదే లక్ష్యం

## - ఆలిండియా ఆర్యవైశ్య ఇండస్ట్రియలిస్ట్ ఫోరం సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి):** ఆర్యవైశ్యులు అంటే ఒక కమ్యూనిటీ మాత్రమే కాదని ఈ దేశానికి ఆర్థిక వెన్నెముక, అసలైన ‘వెల్త్ క్రియేటర్స్ మీరే అని ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్? బాబు అన్నారు. ఆదివారం హైదరాబాద్ లో సిల్వర్ జూబ్లీ సందర్భంగా నిర్వహించిన ఆలిండియా ఆర్యవైశ్య ఇండస్ట్రియలిస్ట్ ఫోరం సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎకనామిక్స్ అనే పదం పుట్టకముందే, మార్కెట్ అనే కాన్సెప్ట్ ప్రపంచానికి తెలియకముందే, దేశ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టిన అసలైన ఆర్కిటెక్ట్స్ ఆర్యవైశ్యులేనని చెప్పారు. ప్రపంచం మొత్తం ఇప్పుడు స్టార్టప్‌ల గురించి మాట్లాడుతున్నా వందల ఏళ్ల క్రితమే ఎలాంటి సపోర్ట్ లేకుండా వ్యాపార సామ్రాజ్యాలను నిర్మించిన అసలైన ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆర్యవైశ్యులేనని మంత్రి శ్రీధర్? బాబు అన్నారు. ఒకప్పుడు కస్టమర్ షాపుకు వచ్చేవాడని,ఇప్పుడు బిజినెస్ కస్టమర్ దగ్గరకే వెళ్తోందని చెప్పారు. టెక్నాలజీ ఇప్పుడు ఆప్షన్ కాదు, అవసరమని అన్నారు. ఏఐ, మెషిన్ లెర్నింగ్, ఆటోమేషన్ వంటి ఆధునిక టెక్నాలజీలు కేవలం ఐటీ కంపెనీలకే కాకుండా సంప్రదాయ వ్యాపారాలను స్మార్ట్ బిజినెస్‌లు గా మార్చడానికి ఉపయోగపడతాయని మంత్రి వివరించారు. గత రెండేళ్లలో తెలంగాణ పారిశ్రామికవేత్తలకు స్వర్గధామంలా మారిందని, గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ డెస్టినేషన్‌గా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోందని మంత్రి అన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’తో పాటు పీస్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అందిస్తున్న ప్రో–బిజినెస్ ప్రభుత్వం తమదని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. లోకల్ ప్రొడక్షన్ టు గ్లోబల్ డామినేషన్ లక్ష్యంగా తెలంగాణను ప్రపంచ పారిశ్రామిక పటంలో అగ్రస్థానంలో నిలబెట్టడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. మేడ్ ఇన్ తెలంగాణ ట్యాగ్‌ను అంతర్జాతీయ మార్కెట్‌లో క్వాలిటీ బెంచ్‌మార్క్‌గా మార్చాలన్నదే లక్ష్యమని చెప్పారు. ఆర్యవైశ్యులు ఇక మైక్రో లెవల్ ఆలోచనలకే పరిమితం కాకుండా మ్యాక్రో లెవల్‌లో ఇంపాక్ట్ క్రియేట్ చేయాలని సూచించారు. ఇన్నోవేటివ్, డిస్క్రిప్టివ్ ప్రాజెక్ట్‌లతో ముందుకు రావాలని, ప్రభుత్వమే పూర్తి మద్దతుగా ఉంటుందని హామీ ఇచ్చారు. అన్నదానం, విద్యాదానం, ధార్మిక కార్యక్రమాల ద్వారా సమాజానికి తిరిగి ఇస్తున్న సేవ ఆర్యవైశ్యుల ప్రత్యేకత అని ప్రశంసించారు. సిల్వర్ జూబ్లీ దాటి గోల్డెన్ జూబ్లీ దిశగా ఆర్యవైశ్యుల ప్రయాణం కొనసాగాలని, తెలంగాణ అభివృద్ధిలో వారి భాగస్వామ్యం ఎప్పటికీ కీలకంగా ఉండాలని మంత్రి శ్రీధర్ బాబు ఆకాంక్షించారు.




# వార్డు అభివృద్ధే లక్ష్యం... ఆశీర్వదించండి

## - బిఆర్ఎస్ అభ్యర్థి బేగరి అనిల్

**చేవెళ్ల ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల్లో 9 వ వార్డును సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని బీఆర్ఎస్ 9 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బేగరి అనిల్ తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో గెలిచి వార్డులో ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపిస్తానని ఆయన భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా పార్టీ బీ--ఫారం స్వీకరించిన అనంతరం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ నాయకత్వంలో అమలైన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. డ్రైనేజీ, అంతర్గత రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. మహిళలు, యువత, రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొని మద్దతు తెలిపారు.



# రైతులకు న్యాయం జరిగేలా కృషి

## - సర్పంచ్ కొలన్ రమాదేవి

## - మొండిగౌరెల్లిలో సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభ



**యాచారం, జనవరి ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి):** త్వరలోనే అధికారులు అందరినీ కలిసి గ్రామంలోని రైతులందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తామని సర్పంచ్ కొలన్ రమాదేవి అన్నారు. మొండిగౌరెల్లిలో సోమవారం సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో పాల్గొన్న ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు చేపడుతున్న పనుల వివరాలు ప్రజలకు వివరించారు. పలువురు ప్రజలు గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని అధికారుల దృష్టికి తీసుకురావడంతో త్వరలోనే వాటిని పరిష్కరించేలా కృషి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. గతంలో భూ సేకరణ కోసం ఇచ్చిన నోటిఫికేషన్ లో 19, 68, 127 అసైన్మెంట్ భూముల సర్వే నెంబర్లతోపాటు ఇతర సర్వే నెంబర్లు భూముల విషయమై అధికారులు గ్రామస్తులను రైతులను పక్కదోవ పట్టిస్తున్నారని గ్రామస్తులు సభ దృష్టికి తెచ్చారు. ఈ విషయమై సర్పంచ్ మాట్లాడుతూ.. అసైన్డ్ భూముల సేకరణ పై ఇంతకుముందే పాలకవర్గంతో తీర్మానం చేశామని, నేడు గ్రామసభలోను తీర్మానం చేశామని త్వరలోనే గ్రామస్తులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించి విషయాన్ని తహసిల్దార్, ఆర్డిఓ, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామసభలో ఉప సర్పంచ్ బడే కుమార్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చుక్కాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులు ప్రారంభం

## - ఉపాధి హామీ పనులు ప్రారంబించిన సర్పంచ్ మ్యాకం వీరేశలింగం



**తలకొండపల్లి ఫిబ్రవరి02 (ప్రజాజ్యోతి):** ఉపాధి హామీ పనులను పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని చుక్కాపూర్ సర్పంచ్ మ్యాకం వీరేశలింగం అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనులను గ్రామ సర్పంచ్ మ్యాకం వీరేశలింగం సోమవారం ప్రారంభించారు. గ్రామానికి చెందిన ఇటిక్యాల పాండురెడ్డి పొలంలో కూలీలు కంపచెట్లు తొలగించే పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లావణ్యశ్రీనివాస్, ఈసి కృష్ణయ్య, వార్డు సభ్యులు కమఠం శేఖర్, రైతు పాండురెడ్డి, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు లక్నమోనీ మల్లయ్య, బాలమల్లేష్, మేటి జంగయ్య, నాగులు, కూలీలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**చేవెళ్ల ఫిబ్రవరి 02(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో గ్రామ మాజీ సర్పంచ్ ఊరడి నర్సింలు, బలిజే రమేష్ ఆధ్వర్యంలో మొదటి వార్డుకు చెందిన న్యాయవాది మారెళ్ళ గోపాల్, మతిన్, అజ్మత్, రమేష్ మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. టిఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు వచ్చి పార్టీలో చేరామని తెలిపారు. మొదటి వార్డు అభ్యర్థి గెలుపు కొరకు కృషి చేస్తామన్నారు.

## విద్యా కమిషన్ సభ్యుని కలిసిన వెల్జాల్ కాంగ్రెస్ నేతలు



**తలకొండపల్లి ఫిబ్రవరి02 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు డాక్టర్ చారకొండ వెంకటేష్‌ను హైదరాబాద్‌లో వారి కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చారగొండ వెంకటేష్ మాట్లాడుతూ..వెల్జాల్ గ్రామానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ (టిపిఎస్)ను మార్చి నెలలో మంజూరు చేయడం జరుగుతుందని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. వచ్చే అకాడమీ సంవత్సరం నుండి తెలంగాణ పబ్లిక్ స్కూల్ లోనే అడ్మిషన్లు జరుగుతాయని ఆయన హామీ ఇచ్చారని గ్రామ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ జి. శ్రీనివాసమూర్తి,మాజి సింగల్ విండో చైర్మన్ ఏ. అంజయ్య గౌడ్,మాజీ ఉప సర్పంచ్‌లు బి. నర్సింలు, ఎం.ఏ అజీజ్,మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి. ఆరిఫ్ నాయకులు టి. కృష్ణయ్య గౌడ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి వచ్చిన ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

**- విమానాశ్రయంలో ఘన స్వాగతం పలుకుతున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 2 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన ముగించుకుని సోమవారం తెల్లవారుజామున స్వదేశానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శంషాబాద్ విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. తెలంగాణ రైజింగ్ --2047 విజన్‌లో భాగంగా ప్రపంచంలోనే పేరెన్నికగన్న కంపెనీలు పాల్గొన్న దావోస్ అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సులో పాల్గొన్న ముఖ్యమంత్రి, తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న విశాల అవకాశాలను ప్రపంచ కార్పొరేట్ ప్రతినిధులకు వివరించారు. అనంతరం అమెరికా వెళ్లి ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీలో 20 దేశాలకు చెందిన 60 మంది ప్రముఖులు పాల్గొన్న 21వ శతాబ్దపు నాయకత్వంపై నిర్వహించిన ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా పూర్తి చేసి పట్టా పొందారు. ఈ శిక్షణను పూర్తి చేసిన భారతదేశపు తొలి ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిన "నిత్య విద్యార్థి" ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే శ్రీగణేష్ అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ దిశగా ముఖ్యమంత్రి చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన ప్రశంసించారు.

## బీఆర్ఎస్ బీ--ఫామ్ అందుకున్న తలారి యాదయ్య



**చేవెళ్ల ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలో 14 వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తలారి యాదయ్య సోమవారం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా పార్టీ బీ--ఫామ్ అందుకున్నారు. అనంతరం వార్డులో పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 వ వార్డులో బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తానని ధీమా వ్యక్తం చేశారు. చేవెళ్ల పట్టణ అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని పేర్కొన్నారు. వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని కోరారు. "మీ కుటుంబంలో ఒకడిగా, మీ బిడ్డగా మీ ముందుకు వస్తున్నాను. నన్ను ఆదరించి కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించండి" అంటూ ప్రజలను విజ్ఞప్తి చేశారు.

# పండుగ రోజే టెండర్ల ప్రహసనం మైనార్టీల పట్ల అధికారుల నిర్లక్ష్యం

**- రేపే షబ్-ఎ-బరాత్.. రేపు మధ్యాహ్నమే టెండర్ల గడువు ముగింపు**

**- పవిత్ర దినాన పనులు చేస్తారా? పండుగ ముగిశాక మొదలెడతారా?**

**- శ్మశాన వాటికల నిర్వహణలో అధికారుల, పాలకుల తీవ్ర జాప్యం**

**- నిధుల స్వాహా కోసమేనా ఈ చివరి నిమిషం హడావుడి?**



**శేరిలింగంపల్లి, జనవరి 02 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాతృశ్రీ నగర్ శ్మశాన వాటికను గంగారాం సంగారెడ్డి,కార్తిక్ రాయల, పొట్ట నరేందర్ యాదవ్ ఎండి గౌస్ గర్లతో కలిసి పరిశీలించిన మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి. విందు ముగిశాక విస్తరాకులు ఎత్తినట్లు.. సరిగ్గా ఇదే తీరు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కనిపిస్తోంది. ముస్లిం మైనార్టీ సోదరులు అత్యంత పవిత్రంగా జరుపుకునే షబ్ ఎ బరాత్ పర్వదినం రేపు (మంగళవారం) జరగనుంది. అయితే, విడ్డూరంగా శ్మశాన వాటికల శుభ్రత కోసం పిలిచిన టెండర్ల గడువు కూడా రేపు మధ్యాహ్నం వరకు విధించడం అధికారులు,ప్రజాప్రతినిధుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. రేపు మధ్యాహ్నం 2 గంటలకు టెండర్లు ఖరారు చేసి, ఇంకెప్పుడు పనులు ప్రారంభిస్తారని మైనార్టీలు ప్రశ్నిస్తున్నారు. పండుగ అయిపోయాక శ్మశానాలను శుభ్రం చేస్తారా? అని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే, అధికారుల నిర్లక్ష్య వైఖరికి ఇది పరాకాష్ట అని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిధులు లేనప్పుడు కోట్లాది రూపాయలతో శిలాఫలకాలు వేస్తూ హడావుడి చేసే ప్రజాప్రతినిధులు, ఉన్న నిధులను మైనార్టీల శ్రేయస్సు కోసం సకాలంలో ఖర్చు చేయడానికి ఎందుకు వెనుకాడుతున్నారు? వారం రోజుల క్రితమే పూర్తి చేయాల్సిన టెండర్ల ప్రక్రియను, ఉద్దేశపూర్వకంగా పండుగ రోజు వరకు సాగదీయడం వెనుక ఆంతర్యమేమిటి? కేవలం నిధులను కాజేసేందుకే (నిధుల స్వాహా) ఈ చివరి నిమిషం నాటకమాడుతున్నారా అనే అనుమానాలు బలపడుతున్నాయి. పశువుల నిలయంగా పవిత్ర స్థలాలు మరోవైపు క్షేత్రస్థాయిలో పరిస్థితి దారుణంగా ఉంది. మాతృశ్రీ నగర్ డివిజన్, ఆదిత్య నగర్ సర్వే నెంబర్ 80లోని ముస్లిం మైనార్టీ శ్మశాన వాటిక పశువుల సంచారంతో అపరిశుభ్రతకు నిలయంగా మారింది. తమ పెద్దల సమాధుల వద్ద ప్రార్థనలు చేసుకునే పవిత్ర స్థలాన్ని కనీసం శుభ్రం చేయించకపోవడం బాధాకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులను ప్రశ్నిస్తే రేపు చేస్తాం అంటూ దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నారని మండిపడుతున్నారు. రేపు మధ్యాహ్నం టెండరు ఖరారైతే, సాయంత్రం జరిగే పండుగకు ఏర్పాట్లు ఎప్పుడు చేస్తారు? ఇది ముమ్మాటికీ మైనార్టీల మనోభావాలతో ఆడుకోవడమేనని మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి మండిపడ్డారు. ఆమె ఆదిత్య నగర్ లోని శ్మశాన వాటికను స్వయంగా పరిశీలించి, అధికారుల, ఎమ్మెల్యే తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# క్యాట్ లెవల్--2 ఫలితాల్లో ప్రభంజనం

**- శ్రీ చైతన్య పాఠశాల, కొంపల్లి--1 సిబియస్ఇ బ్రాంచ్ విద్యార్థుల సత్తా**



**మేడ్చల్, ఫిబ్రవరి 2 (ప్రజాజ్యోతి):** మేడ్చల్: మేడ్చల్ జిల్లా పరిధిలోని గుండ్లపోచంపల్లిలో గల శ్రీ చైతన్య పాఠశాల -- కొంపల్లి--1 సిబియస్ఇ బ్రాంచ్ విద్యార్థులు క్యాట్ ఒలింపియాడ్ లెవల్--2 ఫలితాల్లో ఘన విజయం సాధించారు. డిసెంబర్ 2025లో నిర్వహించిన జాతీయస్థాయి క్యాట్ లెవల్--2 పరీక్షల్లో ఈ పాఠశాలకు చెందిన 195 మంది విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరచి ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కొంపల్లి--1 ఏజీఎం శ్రీ జి.వి. రమణారావు తెలిపారు. క్యాట్ లెవల్--2లో ప్రతిభ చూపిన విద్యార్థులు నగదు బహుమతులు కూడా గెలుచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో విజేత విద్యార్థులకు నగదు బహుమతులు, బంగారు పతకాలు, మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, "ఎలాంటి పోటీ పరీక్షలైనప్పటికీ శ్రీ చైతన్య విద్యార్థులు ముందుంటారని చెప్పేందుకు ఈ ఫలితాలే నిదర్శనం. విద్యార్థుల్లో పోటీ తత్వం, క్రమశిక్షణ, కఠిన శ్రమకు ఇవి సాక్ష్యంగా నిలుస్తున్నాయి" అని పేర్కొన్నారు. అభినందన సభలో శ్రీ చైతన్య పాఠశాల అకడమిక్ డైరెక్టర్ సీమ గారు, ఏజీఎం శ్రీ జి.వి. రమణారావు, కోఆర్డినేటర్లు శ్రీ జె. రవికుమార్, శ్రీ శోమేశ్వర రావు, ప్రిన్సిపాల్ రాజేష్ రెడ్డి, డీన్, బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులను ఘనంగా అభినందించారు. జాతీయస్థాయి ఒలింపియాడ్‌లో ఈ విజయం పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# మున్సిపల్‌లో బీజేపీ జెండా ఎగరాలి

**- చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పిలుపు**

**చేవెళ్ల ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి):** మున్సిపాలిటీలో బీజేపీ జెండా ఎగరాలని, మున్సిపల్ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 14 15 16 17 18 వార్డులలో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలుసుకుని కమలం గుర్తుకు ఓటు వేసి బీజేపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ అభివృద్ధికి స్పష్టమైన ప్రణాళికలు బీజేపీ వద్ద ఉన్నాయని, ప్రజల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని తెలిపారు. వార్డుల అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉందన్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండే అభ్యర్థులను ఎన్నుకోవాలన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి, డాక్టర్ వైభవ్ రెడ్డి, శేఖర్ రెడ్డి, శరవలింగం, వెంకటేష్, జంగయ్య, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పాదచారుల భద్రతే లక్ష్యం: సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్

### -రాయదుర్గం--టీ హబ్ మార్గంలో తొలి దశ స్కైవాక్ నిర్మాణ ప్రతిపాదనలు



**శేరిలింగంపల్లి,జనవరి 02 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ ఐటీ కారిడార్‌లో పాదచారుల భద్రత కోసం, ట్రాఫిక్ రద్దీని గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో రాయదుర్గం మెట్రో స్టేషన్ నుంచి టీ హబ్ వరకు తొలి దశ స్కైవాక్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపనున్నారు. ఈ నేపథ్యంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్,నేతృత్వంలో అధికారుల బృందం సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించింది. ఈ స్కైవాక్ రాయదుర్గం మెట్రో స్టేషన్ నుంచి ఐకియా ఫ్లైఓవర్, ఐఓసీఎల్ మీదుగా టీ హబ్ వరకు విస్తరించనుంది. ఐటీ కంపెనీలు, కార్యాలయాలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో పాదచారుల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో పాటు ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. స్కైవాక్ నిర్మాణంతో వాహనాల రాకపోకలు సజావుగా సాగడంతో పాటు పాదచారులు ప్రమాదాలు లేకుండా రహదారి దాటే వీలు కలగనుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే ట్రాఫిక్ రద్దీ సుమారు 30 శాతం వరకు తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ ప్రాజెక్టును ఎస్సీఎస్సీ సహకారంతో వివిధ సంస్థల భాగస్వామ్యంతో చేపట్టనున్నాయి. తొలి దశలో సుమారు 500 మీటర్ల పొడవు గల స్కైవాక్‌ను నిర్మించనున్నారు. అలాగే టీ హబ్ నుంచి మైండ్ స్పేస్ సీ--గేట్ వరకు సుమారు 400 మీటర్ల పొడవైన అండర్‌పాస్ టన్నెల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐఏఎల్ఏ) ద్వారా తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీఐఐసీ) నుంచి ప్రభుత్వానికి ఈ ప్రతిపాదనలు పంపనున్నారు. భవిష్యత్తులో ఈ స్కైవాక్‌ను ఇతర ప్రాంతాలకు విస్తరించేలా ప్రణాళికలు రూపొందించారు. ఈ పనుల పురోగతిని జీహెచ్ఎంసీ, టీజీఐఐసీ, ఐఏఎల్ఏ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశాల ద్వారా క్రమం తప్పకుండా పర్యవేక్షించనున్నారు. సీపీ వెంట కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ ఐపీఎస్, శేరిలింగంపల్లి ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్, మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి కుమార్, ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, మాదాపూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ కుమార్, రాయదుర్గం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పవన్, ఎస్సీఎస్సీ సీఈవో నావెద్, రహేజా మైండ్ స్పేస్, సత్వ, దివ్యశ్రీ, ఫీనిక్స్ గ్రూప్ సంస్థల ప్రతినిధులు ఉన్నారు.

# ముచ్చింతల్ చిన్నజీయర్ స్వామి ఆశ్రమంలో సమతాకుంభ్-2026

### - శ్రీరామానుజాచార్యా 108 దివ్యదేశాల 4వ బ్రహ్మోత్సవాలు

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి)** రంగా రెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ లోని చిన్నజీయర్ స్వామి ఆశ్రమంలో సోమవారం త్రిదండి చిన్నజీయర్ స్వామి పర్యవేక్షణలోసమతాకుంభ్--2026 బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సమతాకుంభ్--2026 శ్రీరామానుజాచార్య 108 దివ్యదేశాల 4వ బ్రహ్మోత్సవాల మూడోవ రోజు ఉదయం యాగశాలలో ప్రత్యేక ఆరాధనలు, తీర్థగోష్టి నిర్వహించారు. సమాతమూర్తి ప్రాంగణంలో రామానుజ నూత్తందాది పారాయణం చేయడం మన అదృష్టంరెండొవ రోజున జరికిన గరుడ వాహనంపై ఊరేగిన 18 దివ్యదేశ మూర్తులకి తిరుమంజన సేవలు నిర్వహించి, అనంతరం అభిషేకం చేశారు. సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణం అనంతరం 37వ దివ్యదేశం నుండి 54వరకు దివ్యదేశాధీశులకు 18 గరుడ సేవలు జరిగాయి సాకేత రామచంద్ర ప్రభువుకు హనుమద్వాహనాము పైన దర్శనం ఇచ్చారు.







# బీసీలకు కేటాయించిన నిధులు వెంటనే విడుదల చేయండి

### బిసి ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు విశారాధన్ మహారాజ్, బాలరాజు బాలగొని

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధిబీసీలకు కేటాయించిన బడ్జెట్ విడుదల చేయాల్సిందే లేదంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం బీసీ ఇంటలెక్చ్యువల్స్ ఫోరమ్, బీసీ పొలిటికల్ ఫ్రంట్, బీసీ సంఘాలు, కుల సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర బీసీల వాటా మాయ మర్మం రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య వక్తలుగా టీ చిరంజీవులు, విశారాధన్ మహారాజ్, బాలరాజు బాలగొని పాల్గొని గత 12సంవత్సరాలలో బడ్జెట్లోని బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది అని తక్షణమే వారికి రావలసిన వారి కోటా విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు 28లక్షల కోట్లను గత 12సం లల్లో రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయగా కేవలం 28 వేల కోట్లు మాత్రమే బీసీ డిపార్ట్మెంట్ ద్వారా ఖర్చు చేశారని తీవ్రంగా ధ్వజమెత్తరు ఈ సమావేశంలో టీ చిరంజీవులు బీసీలకు బడ్జెట్లో ఏ విధంగా అన్యాయం జరుగుతుంది అనేది సవివరంగా వివరించారు. విశారాధన్ మహారాజ్ మాట్లాడుతూ రాజ్యాధికారమే దీనికి విరుగుడు అని ఆదిశగా అందరు ప్రయాణం చేయాలి అని తెలియచేశారు.

బాలగొని బాలరాజు మాట్లాడుతూ బడ్జెట్ లో మా జనాభా ప్రకారం మాకు నిధులు రావాలి



అని అది మా హక్కు అని వ్యాఖ్యానించారు ఎర్ర సత్య నారాయణ, జనార్ధన్ కూడా ప్రసంగించారు. ఈ సభకు ఎర్రమాధ వెంకన్న అధ్యక్షత వహించారు. సభలో తిప్పిరి శెట్టి శ్రీనివాస్ ఎంబీసీ అధ్యక్షులు, మేకల రాములు యాదవ్, దాసోజు లలిత, సూర్యనారాయణ, శంకర్ గంగపుత్ర, సుతారి లక్ష్మణ్, ఎలికట్టే విజయ్ కుమార్, బైరి శేఖర్, దుర్గయ్య గౌడ్ ఐలి వెంకన్న, అంబాల నారాయణ,అవ్వారు వేణు రాపోలు వీరమోహన్, రాపోలు జ్ఞానేశ్వర్, చెన్న శ్రీకాంత్, లింగేష్ యాదవ్ జెల్లా నరేందర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన అలేఖ్య, క్రిశిక

### టీచర్ల, గ్రామస్తుల హర్షం.. అభినందనల వెల్లువ

### రాష్ట్రస్థాయి పోటీల్లోనూ అద్భుతంగా రాణించాలి



**యాచారం, జనవరి ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి):** క్రీడాకారులు క్రీడా నైపుణ్యాలతో అందరూ గర్వించేలా ఉన్నతంగా ఎదగాలని హెచ్ఎం శ్రీదేవి అన్నారు. యాచారం జడ్పీ హైస్కూల్ కు చెందిన అలేఖ్య, క్రిశిక వాలీబాల్ క్రీడలో అత్యుత్తమ ప్రతిభతో సత్తాచాటి రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 1న సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన సబ్ జూనియర్ వాలీబాల్ క్రీడలో అలేఖ్య, క్రిశిక పాల్గొని క్రీడా స్ఫూర్తితో క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పిడి మల్లేష్ చెప్పారు. ఈనెల 5 నుంచి 8 వరకు నిజామాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఇద్దరు క్రీడాకారిణులు పాల్గొననున్నట్లు చెప్పారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన వారిని హెచ్ఎం, పలువురు గ్రామస్తులు అభినందించడంతోపాటు తమ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ అద్భుతంగా రాణించాలని ఆకాంక్షించారు.

# ఘనంగా గర్భిణి మహిళలకు సామూహిక శ్రీమంతాలు

### -శ్రీమంతాలు నిర్వహించిన లింగారావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి దంపతులు



**తలకొండపల్లి ఫిబ్రవరి02 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లాతలకొండపల్లి మండల పరిధిలోని లింగరావుపల్లి,రామకృష్ణాపురం గ్రామపంచాయతీల వద్ద సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గర్భిణి మహిళలకు సామూహిక సీమంతాల కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. లింగరావుపల్లి,రామకృష్ణాపురం గ్రామాలలోని గర్భిణీ స్త్రీలకు పసుపు,కుంకుమ,చీర సారేలు,పూలు పండ్లతో ఘనంగా సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి వారి సతీమణి కాసు లక్ష్మమ్మ చేతుల మీదగా హిందూ సాంప్రదాయ పద్ధతిలో వడినిపండం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి వారి సతీమణి శ్రీ కాసు లక్ష్మమ్మ,వార్డు సభ్యురాలు రాజమోని భాగ్య,కుంబర్తి రమ్య,మల్లెమొగ్గల శ్రీజ,అంగన్ వాడి సూపర్ వైజర్ బాలమణి,టీచర్స్ సుశీల,భారతి,రత్నమ్మ స్కూల్ టీచర్స్,ప్రసన్న,సాత్విక ఆశాలు పద్మ,మల్లమ్మ మరియూ గ్రామ సిబ్బంది గ్రామ ఆడపడుచులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి పెద్దకర్మ కార్యక్రమానికి హాజరైన మధుయాష్కీగౌడ్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** కర్మన్ ఘాట్ లోని వంగా అనంతరెడ్డి గార్డెన్స్ లో జరిగిన చంపాపేట డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి పెద్దకర్మ కార్యక్ర మానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు. మధుసూదన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సుజాత నాయక్ డివిజన్ అధ్యక్షులు లింగాల కిషోర్ గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ నేలపాటి రామారావు బుడ్డా సత్యనారాయణ దేవాలయ కమిటీ డైరెక్టర్లు బండి గారి శ్రీనివాస్ గౌడ్ , తోకటి కిరణ్ , పూల నాగరాజు , సంతోష్, గోపాల్ ముదిరాజ్ నాయకులు బద్రీనాథ్ , ఆల వెంకట్ రెడ్డి దేరంగుల కృష్ణ దాము మహేందర్ యాదవ్ , జగన్ యాదవ్ , గణేష్ రెడ్డి , గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రామకృష్ణ రెడ్డి , శ్రీనాథ్ నాగార్జున రెడ్డి , రమాకాంత్ గారు, రిజ్వాన్ , శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం కొత్వాల్ చెర్వులో విషాదం

- ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు మృతి
- శోకసముద్రంలో కొత్వాల్ చెర్వు (కేసీ) తండా
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మహేశ్వరం పోలీసులు







**మహేశ్వరం,ఫిబ్రవరి 02,(ప్రజా జ్యోతి).** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల పరిధిలోని కొత్వాల్ చెర్వు (కేసీ) తండాలో విషాద ఘటన చోటుచేసుకుంది. తండా పక్కనే ఉన్న చెర్వులో ఈతకు వెళ్లిన ముగ్గురు విద్యార్థుల్లో ఇద్దరు చెర్వులో మునిగి మృతి చెందారు. స్థానికుల కథనం ప్రకారం, రిషి, బద్రినాథ్ అనే విద్యార్థులు మరో బాలుడితో కలిసి చెర్వులో ఈతకు వెళ్లారు. ఈ క్రమంలో రిషి, బద్రినాథ్ లోతులోకి వెళ్లి నీటిలో మునిగిపోయారు. ఈ ఘటనను గమనించిన మూడో బాలుడు భయంతో అక్కడి నుంచి ఇంటికి పరుగెత్తి విషయం చెప్పాడు. సమాచారం అందుకున్న మహేశ్వరం పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. తెల్లవారుజామున ఉదయం 6 గంటల సమయంలో ఇద్దరి మృతదేహాలు చెర్వులో నుండి వెలికితీశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. బాధిత కుటుంబాలను పరామర్శించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# జోనల్ కమీషనర్ను కలసి సమస్యలను వివరించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 02. ప్రజా జ్యోతి:** జీహెచ్ఎంసీ బోయినపల్లి సర్కిల్ పరిధిలోని డివిజన్ల పరిధిలో నెలకొన్న సమస్యలపై టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ మల్కాజిగిరి జోనల్ కమీషనర్ సంచిత్ గంగ్వార్ ఐఎఎస్ ను కలసి చర్చించారు. సోమవారం మల్కాజ్గిరి జోనల్ కార్యాలయంలో జోనల్ కమీషనర్ను టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి నాయక్తులతో కలసి ప్రజలు ఎదుర్కోంటున్న పలు సమస్యలను వివరించారు. హసత్పేట డివిజన్లలోని బోయిన్ చెరువులో పెరుకుపోయిన గుర్రపు డెక్క తొలగించి చెరువు సుందరీకరణ పనులను చెపట్టాలని కోరారు. దోమల నివారణకు తగిన చర్యలు చెపట్టి ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని అందుకు అదికారులకు తగిన సూచనలు చెయ్యాలని తెలిపారు. హస్మత్పేట డివిజన్కు వార్డు కార్యాలయాన్ని ఏర్పాటు చెయ్యాలని, అంజయ్యనగర్ లోని ప్రభుత్వం స్థలంలో బస్తీ దావాఖాన, కమ్యూనీటి హాల్ నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని చెప్పారు. ముఖ్యంగా హస్మతేపేట మోడల్ మార్కెట్ భవనం నిరుపయోగంగా మారిందని అద్దె భవనంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మోడల్ మార్కెట్ భవనంలోకి మార్చాలని కోరారు. మోడల్ మార్కెట్ భవనం నిర్మాణ సమయంలో తొలగించిన రాజీవ్ గాంధీ విగ్రహాన్ని మోడల్ మార్కెట్ భవనం ముందు ఏర్పాటు చెయ్యాలన్నారు.. ప్రకాశ్నగర్ డివిజన్లోని ఎస్సీ, బీసీ కాలనీలో వరద ముంపు నివారణకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని సూచించారు.

**. నాలుగు కోట్ల నిధులను అభివృద్ధి ప్రాతిపదికన కేటాయించాలి**

మెడ్చేల్ మల్కాజ్ గిరి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో విడుదలైన నాలుగు కోట్ల నిధులను అభివృద్ధి ప్రాతిపదికన కేటాయించాలని జోనల్ కమీషనర్ను కోరారు. బోయిన్ పల్లి సర్కిల్ పరిధిలోని ఓల్డ్ బోయిన్ పల్లి, హాస్మత్పేట్ , పతేనగర్. ప్రకాశనగర్. మోండా మార్కెట్ డివిజన్లలో అభివృద్ధి జరగాల్సిన అవసరం ఉందని డివిజన్లపై దృష్టి సారించి నిధులను విడుదల చెయ్యాలని తెలిపారు. దీనికి జోనల్ కమీషనర్ సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. అనంతరం జోనల్ కమీషనర్ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య, రమేష్, మల్లికార్జునయాదవ్. షాయిన్ , అరుణ్, పర్వేజ్. రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# రాంపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**కోటపల్లి ఫిబ్రవరి2(ప్రజా జ్యోతి):** కోటపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో సోమవారం రోజున పలు అభివృద్ధి పనులకు సర్పంచ్ ఢాకా నీలమ్మ మహేశ్వర్ రెడ్డి ఇతర గ్రామ పెద్దలు కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది, వీటిల్లో ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన డ్వాక్రా భవనం, 10 లక్షలు, జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ప్రహారి గోడ నిర్మాణానికి 10 లక్షలు మంజూరైనా సందర్భంగా వాటికి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ డాక నీలమ్మ మహేశ్వర్ రెడ్డి పంచాయతీ రాజ్ డిప్యూటీ అధికారి జితేందర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ , సిబ్బంది, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నబి, గ్రామ ఉపసర్పంచ్ మహబూబ్ అల్లి, వార్డు సభ్యులు లవ కుమార్ , ముర్తుజ ,మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మాధవ్, బిచ్చయ్య, పురుషోత్తం, అనంతి, తదితరులు పాల్గొన్నారు.



# పామెన వార్డులో కాంగ్రెస్ ప్రచార జోరు

**- ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న గోపాల్ రెడ్డి**



**చేవెళ్ల ఫిబ్రవరి 02(ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పామెన వార్డులో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఊపందుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి ధవల్గారి గోపాల్ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఓటర్లను కలుసుకుని పార్టీ హస్తం గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వార్డులో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇస్తున్నారు. ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని చెయ్యి గుర్తుకే ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రచార కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ కంపెనీలతో ఎంఓయూలు

**తెలంగాణ యువతను వంచన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**- తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి**




**మహేశ్వరం, ఫిబ్రవరి 02,(ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నకిలీ కంపెనీలతో బూటకపు ఒప్పందాలు (ఎం ఓ యూ) కుదుర్చుకుంటూ, లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయంటూ తెలంగాణ ప్రజలను, ముఖ్యంగా యువతను పక్కదోవ పట్టిస్తోందని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి ఆరోపించారు. ?ఈ రోజు ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటిస్తున్న పెట్టుబడులన్నీ కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని విమర్శించారు. ఉనికిలోనే లేని కంపెనీలు, లేదా నకిలీ కంపెనీలతో ఎంఓయూలు చేసుకుంటూ, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని అన్నారు. ?నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు వాస్తవ దూరమైన ప్రకటనలతో మరోసారి యువతను మోసం చేస్తోందని ఆయన మండిపడ్డారు. ఈ దొంగ ఒప్పందాల వెనుక ఉన్న అసలు వాస్తవాలను బయటపెట్టాలని, ప్రజలకు నిజాయితీగా సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఉదాహరణకు, గతంలో అమెరికా పర్యటనలో 'స్వచ్ బయో' వంటి కంపెనీలతో రూ. 1000 కోట్ల ఒప్పందం అని గొప్పలు చెప్పారు. తీరా చూస్తే అది ఎంఓయూకి కేవలం రెండు వారాల ముందే పుట్టిన కంపెనీ అని తేలింది. ఇలా ఉనికిలో లేని కంపెనీలు, అడ్రస్ లేని సంస్థలతో ఫోటోలకు ఫోజులివ్వడం తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిందేమీ లేదు."ప్రభుత్వం ఇప్పటికైనా కల్లబొల్లి మాటలు కట్టిపెట్టి, చిత్తశుద్ధితో కూడిన పాలన అందించాలని ఆయన హితవు పలికారు.

# విద్యుత్ సరఫరా నిలిపివేత

**- నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు**

**బోయినపల్లి, ఫిబ్రవరి 02. (ప్రజా జ్యోతి):** 11 కేవీ ఫీడర్లకు సంబంధించిన నిర్వహణ పనులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా మంగళవారం కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. మంగళవారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ఫతేనగర్, వాల్మీకి నగర్, భగత్సింగ్ పార్క్, శివశంకర్ కాలనీ, ఎల్బీఎస్ నగర్ (3వ బ్లాక్), పిట్టల్ బస్తీ, ఫిష్ మార్కెట్, ధనలక్ష్మి కాలనీ, అంజయ్య నగర్, కళ్ళు కంపౌండ్, అశోక్ గార్డెన్ మైన్ రోడ్, బాపూజీ నగర్, భావన కాలనీ, మల్లాని కాలనీ, ఎస్ఎస్వి ఫంక్షన్ హాల్ పరిసరాలు, వికాస్ గ్లాస్ సమీప ప్రాంతాలు, పంచవటి కాలనీ, పవిత్ర హాస్పిటల్ పరిసరాలు, బాపూజీ నగర్ గేట్, స్టార్ సూపర్ మార్కెట్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఆనంద్ నగర్, అమర్ జ్యోతి కాలనీ, భావన కాలనీ, సెంటర్ పాయింట్, పద్మజ నగర్, రిజిస్ట్రేషన్ కార్యాలయం పరిసరాలు, బీఎస్ఎన్ఎల్ ఆఫీస్, గణేష్ టెంపుల్, ఎస్వీఆర్ హోమ్స్, ఫిరోజ్ గూడ, కోయ బస్తీ, ప్రభుత్వ పాఠశాల, పోచమ్మ ఆలయం, అంతమ్మ గూడ, పుల్బాగ్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి శాఖకు సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ఇంటింటి ప్రచారంలో దొరశెట్టికి మంచి ఆదరణ

**-నీకేమా ఓటు అంటూ అభయమిస్తున్న వార్డు ప్రజలు**



**తాండూరు ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి:** – తాండూర్ పట్టణం 23వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొరశెట్టి సత్యమూర్తి ప్రచారంలో దూసుకుపోతున్నారు. స్థానిక ప్రజలతో మమేకమై ఇకముందు కూడా మీతోనే ఉంటాను అనే నమ్మకంతో వాడు ప్రజలను కలిసి తనకి మద్దతు తెలిపాలని ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. గతంలోనే ఇతరులను గెలిపించి అభివృద్ధికి దూరమయ్యామనే సంకేతాలు వార్డు ప్రజలు ఇస్తున్నట్లు కనిపిస్తుంది. ఏది ఏమైనా ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికలలో దొరశెట్టి సత్యమూర్తి ని అత్యధిక మెజారిటీతో గెలిపించడం ఖాయమని పలువురు యువకులు వార్డు ప్రజలు చెప్తున్నారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో 23వ వార్డులో ని ప్రజలందరికీ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సకాలంలో అందించడంతోపాటు ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని విధాల సహకరిస్తానని చెప్తున్నారు సత్యమూర్తి. ఇప్పటికే వార్డు ప్రజలందరినీ కలిసిన దొరశెట్టి సత్యమూర్తికి కౌన్సిలర్గా గెలిపించడం ఖాయమని అభయమిస్తున్నట్లు కనిపిస్తుంది. ఎంతమంది వచ్చి ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన ఈ ఎన్నికలలో సత్యమూర్తిని గెలిపించడం కోసం పని చేస్తామని పలువురు కార్యకర్తలు కంకణం కట్టుకున్నట్లు శ్రమిస్తున్నారు. హస్తం గుర్తుకు ఓటేస్తే సత్యం అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేస్తాడని నమ్మకం కలిగిందని వార్డు ప్రజలు చెప్తున్నారు. ఈనెల 11న జరిగే ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించడం ఖాయమని పలువురు చెప్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా ప్రతినిధులు, యువకులు అభిమానులు ఉన్నారు.

## 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాదించాలి

**-శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ అందించే నగదు బహుమతులు గెలుకోండి**

**-పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రతిభా భారతి**



**తాండూరు ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి :**– వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నంబర్ 2లో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతినిధుల బృందం విద్యార్థులకు అవగాహన సదస్సు కల్పించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రతిభ భారతి చెప్పారు. ఈ సందర్భంగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ "చదువుకో తెలంగాణ" కార్యక్రమంలో భాగంగాశ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ సామాజిక బాధ్యతగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల చదువును ప్రోత్సహించడం కోసం ప్రత్యేక నగదు బహుమతులను ప్రకటించిందని చెప్పారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నంబర్.2 పాఠశాలలో 2025–26వ విద్యా సంవత్సరంలో జరగనున్న పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు అత్యధిక మార్కులు సొంతం చేసుకొని రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి నగదు బహుమతులను గెలుపొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ తాండూరు మేనేజర్ కృష్ణమాచారి, బీడీయం సురేష్, సేల్స్ ఆఫీసర్లు తదితరులు ఉన్నారు.

## ప్రిసైడింగ్ అధికారులు బాధ్యతతో విధులు నిర్వహించాలి

**-జిల్లా ఆదనపు కలెక్టర్ సుధీర్**




**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 02(ప్రజా జ్యోతి):** జిల్లాలో జరుగనున్న 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు పూర్తి బాధ్యతతో ఎన్నికల విధులు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, పోలింగ్ కేంద్రానికి సంబంధించి పూర్తి బాధ్యత వహించాలని తెలిపారు. పోలింగ్ సామగ్రిని స్వీకరించి సరిచూసుకోవాలని, ఒక ఓటర్కు ఒక ఓటు నిబంధనను అమలు చేయాలని, మహిళలు, వికలాంగులకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనర్లు ఎన్నికల విధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైనింగ్ నోడల్ అధికారి మాధవ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ విక్రమ సింహా రెడ్డి, నాగరాజు, నటరాజు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్‌లో మద్యం మత్తులో లారీ బీభత్సం

**- తండ్రీ--కొడుకు మృతి... తల్లికి తీరని విషాదం**



**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ పట్టణంలో ఆదివారం ఉదయం చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరి ప్రాణాలను బలి తీసుకుంది. మద్యం మత్తులో లారీ నడిపిన డ్రైవర్ నిర్లక్ష్యమే ఈ దుర్ఘటనకు కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. వికారాబాద్ పట్టణ పరిధిలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం మలుపు వద్ద ఉదయం సుమారు 7.40 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. కొండాపూర్ కలాన్ గ్రామానికి చెందిన కూలీ చకాలి లాలయ్య (35) తన కుమారుడు రిథిక్ (6)తో కలిసి మోటార్ సైకిల్‌పై వికారాబాద్ వైపు వెళ్తున్నారు. అదే సమయంలో వారి వెనుక లాలయ్య భార్య మేఘన తన కుమార్తె రిషిక (7)తో స్కూటీపై ప్రయాణిస్తోంది. ఈ క్రమంలో వికారాబాద్ నుంచి తాండూర్ వైపు క్రేన్ లోడ్‌తో వెళ్తున్న లారీ (హెచ్ ఆర్ 38 వై 0333) అతి వేగంగా, నిర్లక్ష్యంగా నడిపుతూ ఎదురుగా వచ్చి లాలయ్య మోటార్ సైకిల్‌ను ఢీకొట్టింది. ఆపై అదుపు తప్పిన లారీ స్కూటీని కూడా ఢీకొట్టింది. అనంతరం లారీ తో పాటు క్రేన్ బోల్తా పడుతూ లాలయ్య, రిథిక్‌పై పడటంతో సంఘటన స్థలంలోనే తీవ్ర విషాదం నెలకొంది. సమాచారం అందుకున్న వికారాబాద్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వారిని వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బాలుడు రిథిక్ ఉదయం 8.38 గంటలకు మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన తండ్రి లాలయ్య ఉదయం 10.37 గంటలకు మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. విచారణలో లారీ డ్రైవర్ ఎమ్.డి. షకీర్ (36), హర్యానా రాష్ట్రానికి చెందినవాడు, మద్యం సేవించి వాహనం నడిపినట్లు తేలిందని పోలీసులు తెలిపారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఒక్కసారిగా భర్త, కుమారుడిని కోల్పోయిన మేఘన పరిస్థితి హృదయవిదారకంగా మారింది. గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల ఎంతటి అపరిహార నష్టం జరుగుతుందో ఈ సంఘటన మరోసారి చాటిచెప్పిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుగ్గ రామలింగేశ్వర టెంపుల్ సమీపంలో అత్యంత ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు రోడ్డును సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

# అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం

**- జనవరిలో జిల్లా వ్యాప్తంగా 22 కేసులు నమోదు**

**- ఎస్పీ స్నేహ మెహ్రా**



**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 02(ప్రజా జ్యోతి):** జిల్లాలో అక్రమ రవాణా, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా జనవరి నెలలో జిల్లా వ్యాప్తంగా మొత్తం 22 కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లపై 14 కేసులు, ఎర్రమట్టి అక్రమ రవాణాపై ఒక కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేసినట్లు వెల్లడించారు. అలాగే నిషేధిత చైనా మాంజా విక్రయాలపై నిఘా పెంచి 4 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఇతర అక్రమ కార్యకలాపాలపై చర్యలు తీసుకుని పేకాట స్థావరాలపై ఒక కేసు, మాదకద్రవ్యాల నిరోధక చట్టం (ఎన్ డి పి ఎస్) కింద ఒక కేసు, కల్తీ ఆహార పదార్థాల విక్రయంపై ఒక కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అక్రమాలపై నిరంతరం తనిఖీలు కొనసాగుతాయని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు పోలీసులకు సహకరించి, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై సమాచారం అందించాలని ఆమె కోరారు.

## మిషన్ 10వ తరగతి పోస్టర్ ఆవిష్కరణ




**పరిగి, ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన "మిషన్ 10వ తరగతి" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీఆర్ఆర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి ఈ కార్యక్రమం గొప్ప అవకాశాన్ని కల్పిస్తున్నదని అన్నారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ. 2.20 కోట్ల నగదు బహుమానాలు అందించనున్నట్లు తెలిపారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ఫస్ట్ ర్యాంకర్‌కు రూ. 5 లక్షలు, సెకండ్ ర్యాంకర్‌కు రూ. 3 లక్షలు, జిల్లా స్థాయి ఫస్ట్ ర్యాంకర్‌కు రూ. 2 లక్షలు, నియోజకవర్గ స్థాయిలో విజేతకు రూ. 1 లక్ష, మండల స్థాయి టాపర్‌కు రూ. 10,000 నగదు బహుమానం అందజేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో పోటీ భావన పెరిగి, మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉందని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధిలో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలట్‌కు దరఖాస్తు చేసుకోవాలి

**-,జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రకటన**



**- వికారాబాద్ ప్రతినిధి,ఫిబ్రవరి 02(ప్రజా జ్యోతి):** మున్సిపాలిటీలో ఓటరుగా నమోదై ఉండి, ఎన్నికల విధుల నిమిత్తం డ్యూటీకి నియమించబడిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడానికి అవసరమైన పత్రాలను తేదీ 03-02-2026 లోపు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టల్ బ్యాలట్ కోసం క్రింది పత్రాలు తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు ఫారం--12 (పోస్టల్ బ్యాలట్ దరఖాస్తు ఫారం) ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్ కాపీ, ఈపిక్ (ఎపిక్) కార్డు కాపీ ప్రభుత్వ ఉద్యోగి ఐడీ కార్డు కాపీ పై పత్రాలను సంబంధిత మున్సిపల్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలట్‌కు నియమించబడిన అధికారులకు సమర్పించాలని సూచించారు. పోస్టల్ బ్యాలట్ ద్వారా ఓటు హక్కును ఫిబ్రవరి 6, 7, 8 తేదీలలో వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ప్రజలందరికీ నాణ్యమైన ఆహారం అందే దిశగా అధికారులకు కృషి చేయాలి

## - జిల్లా ఆదనపు కలెక్టర్ రాజేశ్వరి

**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 02(ప్రజా జ్యోతి):** ప్రజలందరికీ నాణ్యమైన ఆహారం అందాలనే దిశగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఆహార భద్రత సలహా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాజేశ్వరి, సుధీర్ లు ఆహార భద్రతపై వివిధ సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వసతి గృహాల్లో, పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించడంతో పాటు ఆహార భద్రత నియమాలను పాటించాలన్నారు. అంగన్వాడి, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, వసతి గృహాల్లో అందిస్తున్న భోజనాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి తనిఖీలు నిర్వహించాలన్నారు. వసతి గృహాల్లో, పాఠశాలల్లో మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. జిల్లాలో నిర్వహిస్తున్న హోటళ్లకు తప్పనిసరిగా లైసెన్సులు కలిగి ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. భోజన నమూనాలను సేకరించి నాణ్యతలను



పరిశీలించాలని వారు అధికారులు సూచించారు. నాణ్యమైన ఆహారాన్ని అందించటమే కాకుండా పరిసరాలు పారిశుధ్యంగా ఉండేలా ఆహార అభద్రత అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో డిపిఓ జయసుధ, డిఇఓ రేణుకాదేవి, డిడబ్ల్యుఓ కృష్ణవేణి, డీఎంహెచ్ఓ స్వర్ణకుమారి , ఆహార భద్రత అధికారి జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం

## - ఎంపీడీవో సోమలింగం, స్థానిక సర్పంచ్ జంబుల రజిత నరసింహులు

**చౌడాపురం మండల (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 02 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని కొత్తపల్లి గ్రామంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చౌడాపూర్ మండల ఎంపీడీవో సోమలింగం, కొత్తపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ జంబుల రజిత నర్సింలు, ఉప సర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నిధులతో మహిళా సమైక్య భవనానికి స్థానిక సర్పంచ్ జంబుల రజిత నర్సింలు,గ్రామ పెద్దల ఆధ్వర్యంలో స్థలాన్ని కేటాయించి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జంబుల రజిత నర్సింలు,ఉప సర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాస్,ఎంపీడీవో సోమలింగం,కొత్తపల్లి గ్రామం పంచాయతీ కార్యదర్శి సురేందర్,వివో నర్సింలు,ఫీల్డ్ అసిస్టెంట్ అశ్విన్ నాయక్ కొత్తపల్లి గ్రామ బి ఆర్



ఎస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు,జంబల రఘు,పెంటల చంద్రయ్య,జోగు శ్రీను,దుబాయ్ శీను,కన్న శీను,జంబుల నరసింహ,పెంటల నర్సింహులు మరియు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి లాలయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.



**- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోస్నం వేణుగోపాల్ రెడ్డి.**

**- లాలయ్య కుటుంబానికి 20 లక్షల ఎక్స్గ్రేషియో చెల్లించాలి.**

**- బుగ్గ రామలింగేశ్వర దగ్గర స్పీడ్ బేకర్లు వేయాలి.**

**- మూల మలుపు దగ్గర ఉన్న చెట్లను తొలగించాలి.**

ధారూర్ ఫిబ్రవరి 02(ప్రజా జ్యోతి) వికారాబాద్ జిల్లా ధారూర్ మండల పరిధిలోని కొండాపూర్ కలాన్ గ్రామానికి చెందిన చాకలి లాలయ్య. ఆయన కుమారుడు సోమవారం ఉదయం ప్రమాదానికి గురై చనిపోయారు. ప్రమాదానికి గురైన విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కోస్నం వేణుగోపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ధారూర్ మండలం అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి తో కలిసి చాకలి లాలయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ...ప్రభుత్వం వెంటనే చాకలి లాలయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు. లాలయ్య కుటుంబానికి 20లక్షల ఎక్స్గ్రేషియో చెల్లించాలని తెలిపారు. బుగ్గ రామలింగేశ్వరం దేవాలయం దగ్గర ఉన్న మూల మలుపు దగ్గర వెంటనే ఆర్అండ్ బి అధికారులు చొరవ తీసుకొని స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మూల మలుపు దగ్గర ఉన్న చెట్లను ఫారెస్ట్ అధికారులు వెంటనే తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మాపూర్ సర్పంచ్ బోడ అనిల్. మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మనోహర్. చాకలి కొండయ్య. వడ్డే యాదయ్య తదితరులు ఉన్నారు.

# ధారూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడి గా పోటరి మహేష్ యాదవ్ ఏకగ్రీవగా ఎన్నిక.



**ధారూర్ ఫిబ్రవరి 02( ప్రజా జ్యోతి)**



బీఆర్ఎస్ పార్టీ ధారూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడి గా పోటరి మహేష్ యాదవ్ ను గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ధారూర్ మండల కేంద్రానికి చెందిన గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పోటరీ మహేష్ యాదవ్,వైస్ ప్రెసిడెంట్ మహ్మద్ శాన్,ప్రధాన కార్యదర్శి రాహుల్,మైనార్టీ ప్రెసిడెంట్ సద్దాం. యూత్ ప్రెసిడెంట్ వెంకట్,యూత్ వైస్ ప్రెసిడెంట్ గిరి బాబు,ప్రవీణ్ యాదవ్,సోషల్ మీడియా కన్వీనర్ కె. మహేష్ కుమార్,ఈ సందర్భంగా పోటరి మహేష్ యాదవ్ మాట్లాడుతూ...తనపై నమ్మకంతో గ్రామ అధ్యక్షుడిగా నియమించిన గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులకు ధన్య వాదాలు,అలగే పార్టీ కార్యక్రమాలు,ధర్నాలు, రాస్తారోకోలు వంటి పార్టీ కార్యకలాపాలను ముందుకు తీసుకెళ్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చంద్ర మౌళి,ఉప సర్పంచ్ జాంగీర్,మాజీ కోఆప్షన్ సభ్యుడు ఆఫీస్. సీత గారి లచ్చయ్య,చిన్నయ్య గౌడ్. మోహన్ రెడ్డి,అంజన్న,రహీమతుల్లా ఖాన్ నగేష్ గౌడ్. యువ నాయకుడు శశాంక్,యాదగిరి. విజయ్,బీఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టుమెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తులకు చివరి తేదీ 31 మార్చి

## - బిసి అభివృద్ధి అధికారి వై.మాధవరెడ్డి

**వికారాబాద్ ప్రతినిధి,ఫిబ్రవరి 02(ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2025--26 విద్యా సంవత్సరానికి పోస్టుమెట్రిక్ స్కాలర్షిప్ తోపాటు ఫీజు రీయంబర్స్మెంట్కు దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ 31-03-2026గా నిర్ణయించినట్లు వికారాబాద్ జిల్లా బీసీ అభివృద్ధి అధికారి వై. మాధవ రెడ్డి తెలిపారు. వికారాబాద్ జిల్లాకు చెందిన బీసీ, ఈబీసీ విద్యార్థులు (నూతన, రెన్యువల్) అర్హతను బట్టి వెబ్సైట్లో నిర్ణీత



తేదీలోగా తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, అలాగే కళాశాలల ప్రిన్సిపాళ్లు మరియు యాజమాన్య ప్రతినిధులు తమ కళాశాల విద్యార్థుల వివరాలు ఈపాస్ వెబ్సైట్లో నమోదు అయ్యేలా పూర్తి బాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు.

# ఘనంగా రుద్రాభిషేక పూజ

**బషీరాబాద్ ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో శిలాదేవి మాజీ ఎమ్మెల్యే ఎం నారాయణ రావు నివాసంలో సోమవారం రుద్రాభిషేక పూజ కార్యక్రమానికి కాంగ్రెస్ కార్యకర్తలను



సర్పంచులను వార్డు మెంబర్లను ఈ కార్యక్రమానికి. సోదర భావంగా ఆహ్వానించారు, ఈ కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎస్ వెంకటేష్ మహారాజ్, మాజీ జెడ్పిటిసి రాకేష్ మహారాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రోహిత్ మహారాజ్, ఉప సర్పంచ్ రజాక్, పవన్ ఠాకూర్ సాయిల్ గౌడ్, రాజన్న, నరేష్ చవాన్, రవి ప్రసాద్ సునీల్ ప్రసాద్, రాము నాయక్ సాబయ్య, సోను తదితరులు పాల్గొన్నారు.

# అమలు కానీ హామీలిచ్చి అధికారంలోకి వచ్చారు

## -కౌన్సిలర్ గా సద్ది నిషిత రెడ్డిని గెలిపించాలి

## -ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి



**మేడ్చల్, ఫిబ్రవరి 2 (ప్రజాజ్యోతి)** ఎల్లంపేట్ మున్సిపాలిటీలో ఎమ్మెల్యే మల్లారెడ్డి బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల తరఫున జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధి 22వ వార్డు మైసరెడ్డి పల్లిలో ప్రచారంలో భాగంగా సోమవారం నిర్వహించిన కార్నర్ మీటింగ్లో ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని 22వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సద్ది నిషిత రెడ్డికి వార్డు ప్రజలు ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి కరువైందని ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆరోపించారు. ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా ప్రజలకు పత్తా లేరని మల్లారెడ్డి అన్నారు. ఫ్రీ బస్సు ఇచ్చారు కానీ తమ ప్రభుత్వంలో మైసిరెడ్డిపల్లి గ్రామానికి గంటకోసారి వచ్చే బస్సు రోజుకొక సారి మాత్రమే వస్తుందని ఆరోపించారు. నీళ్లు, కరెంటు కాంగ్రెస్ ప్రభుత్వంలో విస్తృతంగా ప్రజలకు అందడం లేదని మల్లారెడ్డి అన్నారు. అమలు చేయని హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారం చేపట్టిందని, ప్రజలు మరల బిఆర్ఎస్ ను కోరుకుంటున్నారని ఎమ్మెల్యే మల్లారెడ్డి చెప్పారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధి కోసం పనిచేసేందుకు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న సద్ది నిషిత రెడ్డిని ప్రజలు ఓటేసి గెలిపించాలని ఎమ్మెల్యే మల్లారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# జలమండలి అధికారులతో కలిసి సూర్య నగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ కళ్లెం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి)**హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సూర్య నగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ ఎక్స్టెన్షన్ సమస్యపై కాలనీవాసులు స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి విజ్ఞప్తి మేరకు సోమవారం జలమండలి అధికారులతో కలిసి కార్పొరేటర్ సూర్య నగర్ కాలనీలో పర్యటించి సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సూర్య నగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ ఎక్స్టెన్షన్ పనులకు సంబంధించి సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి, అవసరమైన నిధులు మంజూరు అయ్యేలా జలమండలి ఉన్నతాధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాలనీవాసులు ఎన్నాళ్లుగానో ఎదుర్కొంటున్న మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని, హయత్ నగర్ డివిజన్ అభివృద్ధిలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండదని స్పష్టం చేశారు. అలాగే అధికారులు వెంటనే సాంకేతిక పరిశీలన పూర్తి చేసి, పనులు త్వరితగతిన ప్రారంభించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, జలమండలి మేనేజర్ రాజు, సూపెర్వైసోర్ బాలు,కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు మరియు కాలనీవాసులుం పాల్గొన్నారు.

# ఇంటర్ సిటీ కి చెందిన బస్సును సీజ్ చేసిన వనస్థలిపురం ట్రాఫిక్ పోలీసులు




**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి)** మల్కాజ్ గిరి కమిషనరేట్ సి పి అవినాష్ మహంతి ఆదేశాల మేరకు స్పెషల్ గా ఆటోనగర్ లో ట్రావెల్స్ బస్సులకి డ్రంక్ అండ్ డ్రైవింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగిందని వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ భూపతి ఘట్టుమల్లు తెలిపారు. ఈ క్రమంలో ఇంటర్సిటీకి చెందిన ఒక బస్సు డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లుగా తాము నిర్వహిస్తున్న టెస్టుల్లో తేలిందన్నారు. కేసు నమోదు చేసి బస్సును సీజ్ చేయడం జరిగిందని ఇన్స్పెక్టర్ భూపతి గట్టుమల్లు తెలిపారు. వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్సై బొలిశెట్టి శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# మేయర్, చైర్మన్ ఎంపిక ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

## -రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 2(ప్రజా జ్యోతి):** 2వ సాధారణ మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా మేయర్,చైర్మన్ ఎంపిక ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ శ్రీదేవితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణ పూర్తయ్యిందని, అభ్యంతరాలు, ఉపసంహరణల అనంతరం తుది అభ్యర్థుల జాబితా సిద్ధం చేసి, వెంటనే గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్ల ముద్రణ చేపట్టాలని ఆదేశించారు. ఫిబ్రవరి 11న పోలింగ్, 12న (అవసరమైతే) రీపోలింగ్, 13న ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నట్లు తెలిపారు. మేయర్,చైర్మన్ ఎంపికలో ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ఎంపిక అధికారులకు ఆన్లైన్ ద్వారా శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. జిల్లా



ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణను సమన్వయంతో చేపడుతున్నామని తెలిపారు. ఎన్నికల అనంతరం మేయర్,చైర్మన్ ఎంపిక ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సుదీర్, మున్సిపల్ కమిషనర్ విక్రమ సింహ రెడ్డి, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి



## - ఎన్నికలు ఏవి వచ్చినా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి
## - ఆకుల మైలారం మిర్ఖన్ పేట్ గ్రామాలలో గ్రామ కమిటీలు ఎన్నిక
## - కందుకూరు మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి
## - మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సభవత్ కృష్ణ నాయక్

**మహేశ్వరం, ఫిబ్రవరి 02,(ప్రజా జ్యోతి)** గ్రామాలలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలనికందుకూరు మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డిమహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సభవత్ కృష్ణ నాయక్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కిచ్చేనా గారి లక్ష్మారెడ్డి గారి ఆదేశాల మేరకు ఆకుల మైలారం, మిర్ఖన్ పేట్ గ్రామాలలో గ్రామ కమిటీలు బూత్ కమిటీ కందుకూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యం గా ఇంచార్జిలు మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సభవత్ కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో పూర్తి స్థాయి కమిటీలు వేయడం జరిగింది. ఆకుల మైలారం గ్రామ కమిటీ అధ్యక్షులు గా అండెకర్ సురేందర్, యూత్ అధ్యక్షులు గా మేకల రమేష్, ఉపాధ్యక్షులుగా రావుల శివకుమార్, బీసీ సెల్ అధ్యక్షులు గా గొరిగే మల్లేష్ గా ఎస్సి సెల్ అధ్యక్షులు గా బోరు కిరణ్ మైనిరేటీ అధ్యక్షులు గా మొహమ్మద్ జహంగీర్ కార్యదర్శి గా కాంచేలా శివ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు గా గౌర శ్రీశైలం, రావుల సురేష్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోలు రాణా ప్రతాప్ రెడ్డి, కందుకూరు సర్పంచ్ సరికొండ పాండు, గుమ్మడా వెల్లి సర్పంచ్ పల్స మహేష్ గౌడ్, దావుడ్ గూడా తండా సర్పంచ్ హన్మంత్ నాయక్ మాజీ యూత్ అధ్యక్షులు డిల్లి శ్రీధర్ ముదిరాజ్, మండల్ బీసీ సెల్ అధ్యక్షులు సరికొండ జగన్, మైనరిటి నాయకులు ఖాజా మొయినొద్దీన్, సయ్యద్ అజీజ్,కందుకూరు గ్రామ అధ్యక్షులు గాదె కుమార్,మాజీ సర్పంచ్ లు గొరిగే. రాజు చిర్ర సాయిలు, దేరుంగుల నర్సింహా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేందర్,సీనియర్ నాయకులు కంబాల పల్లి మదన్ పాల్ రెడ్డి, ఏకుల మహేందర్, జాపల బాలరామ్,ఎగ్గిడి జగదీశ్, కాకి నర్సింహా, గండు నర్సింహా, రావుల జంగయ్య, గండు సురేష్, శ్రీశైలం, బొమ్మరాజు జంగయ్య రావుల సురేష్, గుర్రం రజినీకాంత్, రూప్ల నాయక్,కాకి సంతోష్ కుమార్,కాకి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# యెన్కెపల్లి లో 9వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థులు ముగ్గురు యాదవులే

## - గెలిచేది ఎవరో తేలాలంటే ఫిబ్రవరి 13 వరకు ఆగలిసిందే







**మొయినాబాద్: ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి)** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 9వ వార్డ్ రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. ఒకే సామాజిక వర్గానికి చెందిన ముగ్గురు యాదవులు మూడు ప్రధాన పార్టీల నుంచి బరిలోకి దిగడంతో ఎన్నికల పోరు ఉత్కంఠభరితంగా మారింది. బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీల తరఫున ముగ్గురు యాదవ అభ్యర్థులు పోటీ చేయడంతో ఎవరు విజయం సాధిస్తారనే అంశంపై స్థానికంగా విస్తృత చర్చ జరుగుతోంది. తుది తీర్పు కోసం ఫిబ్రవరి 13 వరకు ఆగాల్సిన పరిస్థితి నెలకొంది. బిఆర్ఎస్ పార్టీ తరఫున ముదిగొండ సురేష్ యాదవ్ పోటీ చేస్తున్నారు. ప్రజల మధ్య నిరంతరం ఉండే నాయకుడిగా, సమస్య అంటే వెంటనే స్పందించే వ్యక్తిగా ఆయనకు గుర్తింపు ఉందని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలే తన ప్రధాన అజెండా అని సురేష్ యాదవ్ స్పష్టం చేస్తున్నారు. ఇక బిజెపి పార్టీ నుంచి ముదిగొండ ప్రభాకర్ యాదవ్ బరిలోకి దిగారు. క్రమశిక్షణ, పారదర్శక పాలనతో పాటు వార్డ్ అభివృద్ధిపై దృష్టి సారిస్తానని ఆయన ప్రచారంలో హామీ ఇస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరఫున జెల్లెల్ల శ్రీశైలం యాదవ్ పోటీ చేస్తున్నారు. ప్రజా సమస్యలపై పోరాటమే తన రాజకీయ జీవితం అని చెబుతూ, యువత, మహిళలు, పేదల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఆయన పేర్కొంటున్నారు. ముగ్గురు అభ్యర్థులూ తమ తమ పార్టీ బలంతో పాటు వ్యక్తిగత పరిచయాలు, సేవలను నమ్ముకుని ప్రచారం చేస్తున్నారు. 9వ వార్డ్ ఓటర్లు ఎవరి వైపు మొగ్గు చూపుతారో, ముగ్గురు యాదవుల్లో ఎవరు గెలుస్తారో తెలుసుకోవాలంటే ఫిబ్రవరి 13 వరకు ఎదురుచూడాల్సిందే.